

ఉపాధి పనుల పరిశీలన

నవతెలంగాణ- బాలానగర్

మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనులను మండల అభివృద్ధి అధికారి కృష్ణారావు గురువారం నేరేళ్లపల్లి వాయుగుంట తండాలో పనులను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఉదయం 6 గంటలకు 10 గంటల వరకే పనులు నిర్వహించాలని వేసవిలో వడదెబ్బ కారణంగా కూలీలు ఇబ్బంది పడకుండా ఉండేందుకు తాగునీరు ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఉపాధి హామీ పనులు మండలంలోని అన్ని గ్రామాలలో జాగ్రతగా జరుగుతున్నాయని ఆయన అన్నారు.

నవతెలంగాణ
మహబూబ్‌నగర్
1
శుక్రవారం 21 ఏప్రిల్ 2023

రెండో విడత గొర్రెల పంపిణీ

నవతెలంగాణ - మిడ్జిల్

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న రెండో విడత గొర్రెల పంపిణీ కార్యక్రమం త్వరలో ప్రారంభం అవుతున్నది పశు వైద్య అధికారి డాక్టర్ శ్రావణి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు . కావున రైతులందరూ రైతు వాట 43,750 తమ అకౌంట్ నుండి డిస్టిక్ కలెక్టర్ అకౌంట్లోకి ద్వారా జమ జమ చేయాలని తెలిపారు. ఇందులో మొత్తం యూనిట్ విలువ 1,75,000 దానిలో రైతు వాట 43,750 రూపాయలు రైతులు కలెక్టర్ అకౌంట్లో జమ చేయాలని సూచించారు. రైతులకు 20 గొర్రెలు మరియు ఒక పొట్టేలు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. రైతులందరూ కూడా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

వరికి తెగులు

రైతులు ఆరు గలం కష్టపడి ఎంట పండించిన దిగుబడిపై ఆశలు పెట్టుకున్న రైతులు మెడ విరుపు తెగులుతో ఆందోళన చెందుతున్నారు. వీపనగండ్ల మండలంలో యాసంగిలో సాగు చేస్తున్న వరి పంటకు వైరస్ తెగులు సోకి గొలుసు తాలుగా మారడంతో అన్నదాతలు తీవ్రంగా ఆందోళన చెందుతున్నారు.

- మెడ విరుపు తెగులు
- రైతులు ఆందోళన

నవతెలంగాణ-వీపనగండ్ల

వీపనగండ్ల మండలంలోని 14 గ్రామపంచాయతీలో బోరు బావుల కింద జూరాల, భీమ కాలువల కింద ముందస్తుగా సాగు చేయడంతో రెండు నెలల క్రితం వరి పంట కుదుళ్ళు కుళ్లిపోయే వైరస్ తెగులు తీవ్రంగా నష్టం వాటిల్లింది వ్యవసాయ శాఖ సూచనలతో రైతులు సస్యరక్షణ చర్యలు తీసుకోవడంతో కొంతమేర వైరస్ ను నివారించగలిగారు. కానీ ప్రస్తుతం చెరువుల కింద వాగుల పైన ఆధారపడి ఆలస్యంగా సాగుచేసిన రైతులు లకు మళ్ళీ తెగులు సోకింది. వరి కంకి బయటికి వచ్చే దశలోనే తాలుగా ఉండడంతో అన్నదాతలు తీవ్ర ఆందోళన చెందుతున్నారు మండలంలో యాసంగిలో 10182 ఎకరాల్లో వరి సాగు చేయడం జరిగిందని వ్యవసాయ శాఖ అధికారులే చేప్పారు. ఇప్పుడే వరి కంకి బయటికి వచ్చే దశలో ఉన్న పొలాలకు మెడ విరుపు తెగులు, కాండం తోలుసు ప్రధానంగా నష్టం కలిగిస్తుందని రైతులు ఆందోళన చెందుతున్నారు. నివారణ చర్యల తీసుకోకపోతే నష్టపోయే ప్రమాదం ఉందని వ్యవసాయ శాఖ అధికారులు తెలిపారు. గ్రామాలలో పంటలు పరిశీలన క్షేత్రస్థాయిలో పరిశీలించి తగు సూచనలు చేస్తున్న రైతుల ఆలస్యంగా నివారణ చర్యలు తీసుకోవడంతో నష్టం ఎక్కువగా ఉండే అవకాశం ఉందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం వరి పంటలకు తెగుళ్ల అధికంగా సోకడం జరుగుతుందని రైతులు పేర్కొన్నారు. వరి కంకులు నల్లగా ఏర్పడడం జరుగుతుందని దీంతో తీవ్ర నష్టం వాటిల్లుతుందని ప్రభుత్వం ఆదుకోవాలని రైతులు డిమాండ్ చేశారు.



ఆలస్యంగా వేసిన తెగులు సోకింది

నాటు ను ఆలస్యంగా వేశారు. వాటికి మెడ విరుపు తెగులు వచ్చింది. నాలుగు సార్లు పిచికారి చేసిన పొలంలో చాలావరకు తాలు కనపడుతుంది. పంటకు భారీగా నష్టం జరుగుతుంది. ఈ సంవత్సరం వరి పంటలకు అధికంగా తెగులు సోకడం భారీగా పెట్టుబడి అవుతుంది.

కృష్ణయ్య. గోవర్ధనగిరి

మెడ విరుపుతో తాలుగా మారాయి.

వరి పంట కంకి బయటికి వచ్చే దశలోనే తాలుగా మారిందని చేసిన అప్పటికే వరి తాలుగా మారింది. వేలాది రూపాయలు పెట్టుబడి పెట్టి మెడ విరుపు తెగులుతో వరి దిగుబడి తగ్గే అవకాశం ఉంది.

బత్తుల రాముడు. వీపనగండ్ల

ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలి



వరి పంట కంకి బయటకు రాకముందే రాకముందే సస్యరక్షణ చర్యలు చేపట్టాలి. అధికారులు సూచించిన మందులను పిచికారి చేసుకోవాలి. యూరియా వాడకం తగ్గించాలి. ప్రతి సమావేశంలో రైతులకు అవగాహన కల్పిస్తున్నాం.

దాకేశ్వర్ గౌడ్, మండల వ్యవసాయ శాఖ అధికారి

ఐకెపి ఉద్యోగస్తుల వేతనాలు పెంచాలి

నవతెలంగాణ- కల్వకుర్తి రూరల్

ఐకెపి రంగంలో పనిచేస్తున్న సిబ్బంది వేతనాల పెంచడంతోపాటు నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కారం చేయాలని సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షురాలు జయలక్ష్మి డిమాండ్ చేశారు. గురువారం కల్వకుర్తి పట్టణంలో ఆమె చేపట్టిన సమ్మెకు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. చాలీచాలని వేతనాలతో విధులు నిర్వర్తిస్తున్న ఐకెపి ఉద్యోగుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆమె డిమాండ్ చేశారు. తమ సమస్యలను పరిష్కరించాలని గత నాలుగు రోజులుగా సమ్మె చేస్తున్నారు. గురువారం దీక్షా శిబిరాన్ని సిఐటియు రాష్ట్ర నాయకురాలు సందర్శించి మద్దతు తెలిపారు. ఐకెపి ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని వారు కోరారు. సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించాలని క్రమబద్ధీకరణతో పాటు న్యాయమైన వేతనాలు చెల్లించాలని ఆమె కోరారు. ఈఎస్ఐ పిఎఫ్ ఐ ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని. 19 సంవత్సరాల నుంచి పనిచేస్తున్న వో ఎ ల జీతం ఇవ్వడం విచిత్రంగా ఉందన్నారు. వివో ఏలు చేస్తున్న న్యాయమైన పోరాటానికి సిఐటియు సంపూర్ణ మద్దతు తెలుపుతుందని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు కార్యదర్శి ఆర్ శ్రీనివాసులు మెడికల్ అండ్ హెల్త్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు ఫస్యుద్దిన్ ఐకెపి వికఏల సంఘం అధ్యక్షులు శ్రీనివాసులు కార్యదర్శి దేవయ్య లు ఎల్లమ్మ రాని మమత స్వప్న తదితరులు పాల్గొన్నారు

జిల్లా ఎస్పీకి పితృ వియోగం



నవ తెలంగాణ- మహబూబ్ నగర్

జిల్లా ఎస్పి. కె నరసింహ గారికి పితృ వియోగం జరిగింది. బుధవారం అర్ధరారాత్రి తరువాత 12.15 నిమిషాలకు మారయ్య (76) మరణించారు. తన స్వగ్రామం కొండాపూర్ లో అంత్యక్రియలు నిర్వహించారు.

సీపీఎస్ ముస్లిం ఉద్యోగ ఉపాధ్యాయులకు ఇఫ్తార్ విందు

నవ తెలంగాణ- మహబూబ్ నగర్

పట్టణంలోని సిపిఎస్ ముస్లిం ఉద్యోగ ఉపాధ్యాయులకు ఇఫ్తార్ విందు ఇచ్చినట్లు సిపిఎస్ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు సనాతన భాగస్వామి తెలిపారు. గురువారం టిఎస్ సిపిఎస్‌యు ఆధ్వర్యంలో సిపీఎస్ ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందును ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో సీఐటీయూ ప్రధాన కార్యదర్శి కెఎం చంద్రకాంత్ మాట్లాడుతూ ముస్లిం సోదరులు ఒకరినొకరు గౌరవిస్తూ అందరితో కలిసిపోయి పండుగను జరుపుకోవడం ఆనందంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా బాధ్యులు గోవర్ధన చారి రాఘవేంద్ర ఇనాయత్ రాఘవేందర్ రెడ్డి ఖాదర్ షంషీర్ హుస్సేన్ గౌస్ వెంకటయ్య గౌడ్ మరియు అనేకమంది ఉద్యోగ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఖబరస్తాన్లకు 25లక్షలు మంజూరు : ఎంపీపీ

నవతెలంగాణ- మిడ్జిల్

మండల పరిధిలోని వడియాల్,వెలుగొమ్ముల గ్రామాల్లో ముస్లింకు ఖబరస్తాన్లకు నిర్మాణానికి 25 లక్షలు మంజూరైనట్లు ఎంపీపీ సుదర్శన్ తెలిపారు.ఎంపీపీ సుదర్శన్ జెడ్పిటిసి శశిరేఖ పాలు టిఆర్ఎస్ మండల అధ్యక్షులు పాండు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. జడ్చర్ల ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి సహకారంతో మండల అభివృద్ధికి ఎంతో కృషి చేస్తున్నారని అన్ని వర్గాల అభివృద్ధి లక్ష్యంగా ముఖ్యమంత్రి కేసీఆర్ ఎంతో కృషి చేస్తున్నారని తెలిపారు. వాడియాల్ గ్రామానికి 10లక్షలు,వెలుగొమ్ముల గ్రామానికి 15,00,000 లక్షల రూపాయలతో నిధులు మంజూరు అయినట్లు వారు తెలిపారు. విధులు మంజూరు చేసినందుకు ముస్లిం సోదరులు ఆయా గ్రామ సర్పంచ్లు మంగమ్మ శ్రీనివాసులు,ఎమ్మెల్యే లక్ష్మారెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

కొనసాగుతున్న సమ్మె



నవతెలంగాణ- జడ్చర్ల టౌన్

ఐకెపి , వీవో ఏ ల నిరవధికే సమ్మె 4వ రోజు స్థానిక జడ్చర్ల ఎంఎ డిఓ కార్యాలయం ముందు నిర్వహించారు. ఐకెపి, వీవోల సమస్యలపై స్థానిక ఎంపీడీవో ఉమాదేవికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా సహాయ కార్యదర్శితెలుగు సత్తయ్య, మాట్లాడుతూ ఐకెపి, వీవో ఏ ల న్యాయ మైన డిమాండ్ పరిష్క రించాలన్నారు. కార్యక్రమంలో రమాదేవి, వసియాబేగం, సరిత, గౌతమి ,అలివేల, కల్పన, జగన్ ,శంకర్, భాస్కర్ ,సరస్వతి, భాగ్యలక్ష్మి, ఫాతిమా, యాదమ్మ, పాల్గొన్నారు.

మిడ్జిల్ : వీవో ఎల న్యాయమైన డిమాండ్ ను ప్రభుత్వం ఎందుకు పరిష్కరించలేదని బీజేవైఎం కార్యవర్గ సభ్యులు పల్లె తిరుపతి జిల్లా కార్యదర్శి రాజేశ్వర్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో నిర్వహిస్తున్న వివోఎల సమ్మెకు వారు మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు నరేందర్ వివో ఎల అధ్యక్షు రాలు సరిత దేవమని శివలీల మంజుల గీత వెంకటయ్య, అంజమ్మ తదితరులు పాల్గొన్నారు.

IN THE COURT OF HON'BLE V ADDITIONAL DISTRICT JUDGE, RANGA REDDY DISTRICT L.B.NAGAR
I.A.NO 813 / 2019
O.S.No. 839 / 2019

BETWEEN :-
1.Sunandana Katika w/o K.Pulla Reddy, aged: 66 years, Occ: House wife, Resident of Nagilla village, Madgul Mandal, Ranga Reddy District and another
.....Plaintiff

And

S.SAROJANAMMA w/o late S.JANARDHAN REDDY and others

To,
1. Pavaku Ramesh s/o Krushnaiah, aged: 39 years, Occ: Agricultural, Resident of Marripally hamlit, Amangal Mandal, Mahaboobnagar
2. Povakui Lakshmaiah s/o Ramachandraiah 37 years, Occ: Marripally village, Amangal mandal, Ranga Reddy District.

The above suit is filed for PARTITION and the court summons sent to you returned unserved. The suit is finally posted on 25-04-2023 for your appearance in person or through pleader. You are directed by the Court to appear in person or through authorized pleader on **25-04-2023 at 10-30 am** and in default the Hon'ble Court will decide the case exparte.

BY THE ORDER OF THE COURT
B. RAMANA MURTHY B.Com, BL
ADVOCATE
#10-6-95, Road No.2, Brindavan Colony, Near Old Registrar Office, Saroornagar, Hyd-35
Cell: 9440424507, 9908679966

29న చలో లేబర్ కమిషనర్



నవ తెలంగాణ - మహబూబ్ నగర్

హమాలీలకు వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేసి సంక్షేమ పథకాలు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 29న చలో లేబర్ కమిషనర్ హైదరాబాద్ నిర్వహిస్తున్నట్లు నాయకులు తెలిపారు. గురువారం గోడపత్రికను సిఐటియు కార్యాలయంలో విడుదల చేశారు. జిల్లా సీనియర్ నాయకులు కిల్లె గోపాల్ సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శినల్లవెల్లి కురుమూర్తి, జిల్లా కోశాధికారి బి చంద్రకాంత్ హమాలిస్ ఫెడరేషన్ జిల్లా నాయకులు గోనెల ఆంజనేయులు, గోనెల నాగరాజు ,గోకరి నరసింహులు, కృష్ణయ్య ,రాజకుమార్, శ్రీనివాసులు ఉన్నారు .ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ హమాలీలందరికీ వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేసి సంక్షేమ పథకాలు అమలు చేయాలని, 55 సంవత్సరాలు వయసుపై బడిన అమాలీలకు నెలకు 6000 పెన్షన్ ఇవ్వాలని ,పిఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని. కనీస వేతనము గుర్తింపు కార్డులు రెండు జతల బట్టలు యూనిఫాం ఇవ్వాలని. ప్రమాద బీమా ఇన్సూరెన్స్ సౌకర్యం గుర్తింపు కార్డులు ఇవ్వాలన్నారు. సిడబ్ల్యూ సి,ఎఫ్‌సిఐ, ఎస్డబ్ల్యుసి కార్పొరేషన్ గోదాములలో కాంట్రాక్టు పద్ధతులు ఎత్తివేయాలని, సివిల్ సప్లై హమాలీల వలె జిసిసి హమాలీలకు అమలు చేయాలన్నారు. హమాలీ కార్మికులందరికీ ఇళ్ల స్థలాలు ఇచ్చి డబల్ బెడ్ రూమ్ ఇల్లు నిర్మించాలన్నారు. పని ప్రదేశాల్లో టాయిలెట్స్, విశ్రాంతి గదులు ఏర్పాటు చేయాలని ,ఐకెపి హమాలీలకు ప్రభుత్వ మే బిల్లులు చెల్లించాలన్నారు. సాధన కోసం ఈనెల 29న చలో కమిషనర్ కార్యాలయానికి జిల్లాలోని హమాలీలందరూ పెద్ద సంఖ్యలో తల్లి రావాలని వారు పిలుపునిచ్చారు.

ఎస్సీ, ఎస్టీ ఉద్యోగస్తులను కించపరిచి మాట్లాడితే సహించాం

- బీఎస్పీ జడ్చర్ల నియోజకవర్గం ఇంచార్జి బాలవర్ధన్ గౌడ్

నవతెలంగాణ- మిడ్జిల్

అగ్రవర్ణం అహంకారంతో ఎస్సీ, ఎస్టీ బీసీ ఉద్యోగస్తులపై. ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే అణగారిన వర్గాల ప్రజలు సహించరని బీఎస్పీ జడ్చర్ల నియోజకవర్గం ఇన్చార్జి బాలవర్ధన్ గౌడ్ అనిరుద్ రెడ్డి పై మండిపడ్డారు. గురువారం మండల కేంద్రంలో లంబాడి హక్కుల పోరాట సమితి మండల నాయకులు శ్రీనివాస్ తో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మిడ్జిల్ ఎస్సై రామ్ లాల్ నాయకను కాంగ్రెస్ పార్టీకి చెందిన అనిరుద్ రెడ్డి ఫోన్లో ఇష్టం వచ్చినట్లు మాట్లాడడంపై తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. అనిరుద్ రెడ్డి వార్డు మెంబర్ సర్పంచి, జెడ్పిటిసి గా కూడా పోటీ చేయని నీవు దళిత ఉద్యోగస్తులపై ఇష్టానుసారంగా మాట్లాడితే ప్రజలు సహించరని తెలిపారు. ఉద్యోగ పరంగా ఎస్సై తప్పు చేస్తే జిల్లా అధికారులకు ఫిర్యాదు చేయాలి కానీ దొర హంకారంతో ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే దళిత వర్గల ప్రజలు ఊరుకోమని హెచ్చరించారు. మిడ్జిల్ ఎస్సై రామ్లాల్ నాయక్ కు బహిరంగంగా క్షమాపణ చెప్పాలని, లేనిపక్షంలో ఎస్సీ ఎస్టీ బీసీ ప్రజలను ఏకం చేసి అనిరుద్ రెడ్డి నియోజకవర్గంలో ఇలా తిరుగుతారో చూస్తామని తెలిపారు.

వినియోగం చేసుకోండి: సర్పంచ్ గోవిందు నాయక్.

బాలానగర్ : రాజాపూర్ మండల పరిధిలోని బీపీ నగర్ పంచాయతీలో గురువారం కంటి వెలుగు కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ గోవిందు నాయక్ ప్రారంభించారు అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రయోగాత్మక నడుస్తుందని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన గ్రామస్తులను కోరారు ఈ కార్యక్రమం ఎంతో ప్రజలకు మేలు చేస్తుందని ఆయన అన్నారు మహబూబ్నగర్ హైదరాబాద్ వెళ్లకుండా గ్రామాలలోని కంటి వెలుగు కార్యక్రమం చేపట్టడం ముఖ్యమంత్రి కేసీఆర్ ఎమ్మెల్యేలక్ష్మారెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

యువకులందరూ సేవా భావం కలిగి ఉండాలి : ఎంపీపీ

మిడ్జిల్ : యువకులందరూ కూడా సేవాభావం కలిగి ఉండాలని ఎంపీపీ సుదర్శన్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అల్వాల్ రెడ్డి టిఆర్ఎస్ జిల్లా నాయకులు బాలు అన్నారు. గురువారం మండల కేంద్రంలో 2009 పదో తరగతి విద్యార్థుల బ్యాచ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన రెండు చలివేంద్రాలను స్థానిక ఎంపీటీసీ గౌస్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, వేసవిలో ప్రయాణికుల దాహాన్ని తీర్చేందుకే ఈ చలివేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. స్వచ్ఛందంగా ముందుకు వచ్చి చలివేంద్రాల ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు బాల్ రెడ్డి, బాలు, టైగర్ జంగయ్య ,రాజేష్ , పల్లె తిరుపతి, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు సురేష్ మాదిగ, మరియు పదో తరగతి విద్యార్థులు మల్లేష్, వరుణ్, వెంకటేష్, రమేష్, ఆనంద్ బాలస్వామి, రవీందర్ రెడ్డి, మంగలి అశోక్, గంజి కృష్ణ, రామకృష్ణ ,రఫూఫ్ తదితరులు పాల్గొన్నారు.

చెంచులకు అండగా తెలంగాణ సర్కార్ : మంత్రి



హన్వాడ : "చెంచులకు అండగా తెలంగాణ సర్కార్", తెలంగాణ రాష్ట్రంలో ఉన్న పేదింటి ఆడపడుచులకు కళ్యాణ లక్ష్మి పథకం ఒక వరం లాంటిదని రాష్ట్ర ఎక్సైజ్ క్రీడా శాఖ మంత్రి వి శ్రీనివాస్ గౌడ్ సూచించారు. గురువారం మండల కేంద్రంలో రైతు వేదికలో జరిగిన కార్యక్రమంలో కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 70 ఏళ్ల పరిపాలనచిన ప్రభుత్వాలు ఒక్క రూపాయి కూడా ఆడబిడ్డలకు సహాయం అందించలేదన్నారు. కళ్యాణ లక్ష్మి పథకం ద్వారా పేదింటి ఆడబిడ్డలకు తమ ప్రభుత్వం అండగా నిలుస్తుందన్నారు. కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ పథకం ద్వారా 73 లక్షల 8 4 విలువైన చెక్కులను అందజేశారు. 14 కోట్ల 88 లక్షలు మండలంలో అందించడం జరిగిందన్నారు. అనంతరం సీఎం సహాయ నిధి చెక్కుల పంపిణీ హన్వాడ మండలంలోని 15 మంది అనారోగ్యంతో హాస్పిటల్లో శిక్ష పొందిన వారికి 8 లక్షల 90000 అందించడం జరిగింది

"చెంచులకు అండగా తెలంగాణ సర్కార్"

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సంచులకు అన్ని విధాల అండగా ఉంటుందని ఎక్సైజ్ శాఖ మంత్రి శ్రీనివాస్ గౌడ్ తెలిపారు మండల కేంద్రంలో రైతు వేదిక లో జరిగిన కార్యక్రమంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో సుమారు 100 మంది చెంచులకు దుప్పట్లు వంట సామాన్లు శానిటేషన్ కిట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బాలరాజ్ జెడ్పిటిసి విజయనిర్మల రమణారెడ్డి టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కరుణాకర్ గౌడ్ వైసీపీ లక్ష్మీ మోహన్ ఎంపీడీవో ధనుంజయ గౌడ్ తహసీల్దార్ శ్రీనివాసులు కో ఆప్షన్ నెంబర్ మన్నాన్ రెడ్ క్రాస్ చైర్మన్ నటరాజ్ పార్టీ ప్రజా ప్రతినిధులు నాయకులు పాల్గొన్నారు

హన్వాడ : మైనార్టీల సంక్షేమం కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాల అమలు చేస్తుందని రాష్ట్ర ఎక్సైజ్ క్రీడలు సాంస్కృతిక పర్యటక శాఖ మంత్రి డాక్టర్ శ్రీనివాస్ గౌడ్ తెలిపారు రంజాన్ పండుగ సందర్భంగా గురువారం ఆయన అన్వాడ మండలం కొత్తపేట హన్వాడ గ్రామంలో ముస్లిం మైనార్టీలకు రంజాన్ గిఫ్టను పంపిణీ చేశారు . కార్యక్రమంలో ఎంపీపీ బాలరాజ్ జెడ్పిటిసి జై నిర్మల రమణారెడ్డి మండల పార్టీ అధ్యక్షుడు కరుణాకర్ గౌడ్ వైసీపీ లక్ష్మి మోహన్ అధికారులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు

మహబూబ్ నగర్ : సీఎం కేసీఆర్ కు ప్రతి ఉద్యోగి సహకరించడం వల్లనే తెలంగాణ వచ్చిందని రాష్ట్ర ఎక్సైజ్, క్రీడలు, సాంస్కృతిక, పర్యాటక శాఖ మంత్రి డాక్టర్ వి. శ్రీనివాస్ గౌడ్ అన్నారు. దేశంలో ఎక్కడా లేని జీతాలు మన రాష్ట్రంలో ఉన్నాయని అన్నారు. సెంట్రల్ పి ఆర్ సి కన్నా ఎక్కువ జీతాలు రాష్ట్రంలో ఇస్తున్నామని తెలిపారు. అయినప్పటికీ మూడు నెలల జీతం ఆదాయ పన్ను రూపంలో వెళుతున్నదని, సిపిఎస్ పెన్షన్ కేంద్రం తీసేయడం పట్ల మంత్రి ఆవేదన వ్యక్తం చేస్తూ వీటి హక్కుల సాధనకై కార్యాచరణ రూపొందించాల్సిన అవసరం ఉందని అన్నారు. గురువారం మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో నూతనంగా నిర్మించిన టిఎన్జీవో భవనాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం టీఎన్జీవో డైరీని మంత్రి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మంత్రి మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రంలో టీఎన్జీవోలది పెద్దన్న పాత్ర అని అన్నారు. ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్ల వల్లనే తెలంగాణ రాష్ట్రం వచ్చిందన్నారు. దీనిని దృష్టిలో ఉంచుకొని రాష్ట్ర ముఖ్యమంత్రి మొదటి పిఆర్సిలో అడిగినదానికన్న ఎక్కువగా పిఆర్సి ఇచ్చారని తెలిపారు. జిల్లాలోని ఉద్యోగులందరూ మహబూబ్ నగర్ అభివృద్ధికి పాటు పడాల్సిన అవసరం ఉందని మంత్రి పిలుపునిచ్చారు. కొత్తగా నిర్మించిన టిఎన్జీవో హాల్ కు భవిష్యత్తులో మంచి డిమాండ్ రావాలని, ఉద్యోగుల కార్యక్రమాలను నిర్వహించుకునేందుకు వీలుగా తీర్చిదిద్దాలని, ఇందుకుగాను టీఎన్జీవో భవనంపై మరో ఫ్లోర్ నిర్మించేందుకు రూ. 50 లక్షల నిధులను మంజూరు చేస్తున్నట్లు వెల్లడించారు. మహబూబ్ నగర్ పార్లమెంట్ సభ్యులు మన్నె శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో ఉద్యోగుల పాత్ర మరువలేనిదని, ఉద్యోగుల సహకారంతోనే అభివృద్ధి సాధ్యమవుతుందని, దేశానికి ఉద్యోగులు వెన్నెముక లాంటివారని అన్నారు. ఉద్యమ నేత అయిన మంత్రి శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో మహబూబ్ నగర్ ఎంతో అభివృద్ధి జరుగుతోందని ఎంపీ తెలిపారు. జిల్లా కలెక్టర్ జి .రవి నాయక్ మాట్లాడుతూ... టీఎన్జీవో సంఘంలో జిల్లాలో 4,000 మంది సభ్యులు ఉన్నారని, సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించుకుంటూ వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకోవడం ద్వారా తోటి ఉద్యోగులకు సహాయం చేసి ప్రజల మన్నన పొందుతూ మంచిగా కష్టపడి పనిచేసి మంచి ఫలితాలను సాధించడం పట్ల ఆయన టీఎన్జీవో సంఘ బాధ్యులను, ఉద్యోగులను అభినందించారు. అభివృద్ధి పనుల అమలులో కలిసికట్టుగా పనిచేస్తే మరింత అభివృద్ధిని సాధించి జిల్లాను ముందుకు తీసుకెళ్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో టీఎన్జీవో రాష్ట్ర అధ్యక్షులు మామిళ్ల రాజేందర్, కార్యదర్శి ప్రతాప్, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు రాజీవ్ రెడ్డి, చందర్ నాయక్, మాజీ జిల్లా అధ్యక్షులు రాజేందర్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ కేసీ నర్సింహులు, ముడా చైర్మన్ గంజి వెంకన్న, కేంద్ర టీఎన్జీవో కేంద్ర సంఘం కోశాధికారి శ్రీనివాస్, మున్సిపల్ వైస్ చైర్మన్ తాటి గణేష్, మార్కెట్ కమిటీ చైర్మన్ అబ్దుల్ రహమాన్, కరీంనగర్ జిల్లా అధ్యక్షులు జగదీష్, కౌన్సిలర్ పుష్పావతి తదితరులు హాజరయ్యారు..



అగ్నిమాపక సేవలు ఎంతో విలువైనవి

నవతెలంగాణ- మహబూబ్ నగర్

విపత్తు సమయాలలో ప్రజల ప్రాణాలను కాపాడటంలో అగ్నిమాపక శాఖ సేవలు మరువలేనివని రాష్ట్ర ఎక్సైజ్, క్రీడలు, సాంస్కృతిక పర్యాటక శాఖ మంత్రి డాక్టర్ వి. శ్రీనివాస్ గౌడ్ అన్నారు. ప్రమాదాల పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలు విషయమై ఈనెల 14 నుండి 20 వరకు జిల్లా అగ్నిమాపక శాఖ ఆధ్వర్యంలో జిల్లాలో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో భాగంగా గురువారం మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని అగ్నిమాపక శాఖ కార్యాలయ ఆవరణలో నిర్వహించిన ముగింపు సమావేశానికి మంత్రి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజల ప్రాణాలను రక్షించడంలో సైనికుల మాదిరిగానే మిలిటరీ, నేవీ, ఎయిర్ఫోర్స్ ,పదాతి దళాలు పోరాటం చేసినట్లుగానే అగ్నిమాపక శాఖ అధికారులు, సిబ్బంది సైతం అగ్ని ప్రమాదాల నుండి ప్రజల ప్రాణాలను, ఆస్తులను రక్షించడంలో ముందుంటున్నారని అన్నారు. ముఖ్యంగా అగ్ని ప్రమాదాలు సంభవించినప్పుడు వారు చేసే సేవలు మరువలేనివని అన్నారు. 24 గంటలు విధుల్లో ఉంటూ, అర్ధరాత్రి సమయాలలో సైతం విషయం తెలిసిన వెంటనే సంఘటన స్థలానికి వెళ్లి ప్రజల ప్రాణాలను, ఆస్తులను అగ్ని ప్రమాదానికి గురికాకుండా కాపాడిన సంఘటనలు అనేకం ఉన్నాయని అన్నారు. జిల్లాలో జడ్చర్లలో హైవేలో ఒక కొత్త ఫైర్ స్టేషన్, మహబూబ్ నగర్ పట్టణంలో మరో ఫైర్ స్టేషన్ ఏర్పాటు చేస్తామని తెలిపారు. జిల్లా అగ్నిమాపక శాఖ అధికారి సుధాకర్, స్థానిక కౌన్సిలర్ మునిరుద్దీన్, అధికారులు, ప్రజాప్రతినిధులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

రాజ్యాంగ హక్కులను ధ్వంసం చేస్తున్న మోడీ : సీపీఐ(ఎం)

మహబూబ్ నగర్ : రాజ్యాంగ హక్కులను మోడీ ధ్వంసం చేస్తున్నరని , భారతదేశంలో రెండోసారి బిజెపి అధికారంలోకి వస్తే మన ధర్మ రాజ్యాంగం అమలు చేస్తారని సీపీఐ(ఎం) పార్టీ జిల్లా కార్యదర్శి ఏ రాములు ఆరోపించారు. గురువారం జిల్లా కేంద్రంలోని మెట్టుగడ్డ లో గల ప్రెస్ క్లబ్లో ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా నవ తెలంగాణ విలేకరుల వర్క్ షాప్ ప్రాంతీయ ప్రతినిధి పరిపూర్ణం అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఏ రాములు మాట్లాడుతూ భారతదేశం ప్రపంచంలో అత్యంత విలువ గల ప్రజాధరణ పొందిన రాజ్యాంగం మనది అని వారు గుర్తు చేశారు. అన్ని వర్గాలకు మతాలకు ప్రాంతాలను సమన్వయం చేస్తూ రాసుకున్న భారత రాజ్యాంగం పై బిజెపి అధికారం చేపట్టిన తర్వాత విధ్వంసం చేసేందుకు అనేక ప్రయత్నాలు చేస్తూ చరిత్రను వక్రీకరించే పనిలో ఉందన్నారు. ఇప్పటికే పాఠ్యపుస్తకాలలో లౌకిక ప్రజాస్వామ్య విలువలు బోధించే పాఠ్యాంశాలను తొలగించే పనిలో ఉందని వారు తెలిపారు. భిన్నత్వంలో ఏకత్వం కలిగిన మన ఆర్థిక వ్యవస్థను కార్పొరేట్ వ్యాపారులకు కారు చౌకగా అమ్మేస్తూ ప్రజల జీవితాలతో చెలగాటం మారుతుందని ఆరోపించారు. హిందుత్వమే ప్రధాన బిజెపి దేశంలో అడుగులు వేస్తుందన్నారు. మైనార్టీ వర్గాలను పై విద్వేషాలు రెచ్చగొడుతూ మెజార్టీ హిందుత్వాలను ఏకం చేస్తూ రాచరిక పాలన దేశంలో కొనసాగిస్తుందన్నారు. రెండోసారి అధికారం చేపడితే దేశంలో పత్రికలు హక్కులు కూడా స్వేచ్ఛగా నడిచే అవకాశం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. బిజెపి మత ఉన్మాదాలకు వ్యతిరేకంగా నవ తెలంగాణ పత్రిక విలేకరులు వార్తా కథల ద్వారా బిజెపి వాస్తవ విధానాలను ప్రజలకు వివరించాలని వారు కోరారు, ఈ వర్క్ షాప్ లో జనరల్ మేనేజర్ వాసు ప్రాంతీయ మేనేజర్ కార్తీకు సిబ్బంది పాల్గొన్నారు. అనంతరం 2022 23 ఏడాదికి సంబంధించిన ఉత్తమ వార్తలు రాసిన విలేకరులు అత్యధిక బిజినెస్ తెచ్చిన వారిని సాల్వల తో సన్మానించారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.





అంబలి కేంద్రం ప్రారంభం

నవ తెలంగాణ -ఆత్మకూరు

అమరచింత మండల కేంద్రంలోని యూనియన్ బ్యాంక్ ఎదురుగా గురువారం నాస్తిక సమాజం ఆధ్వర్యంలోఅంబలి కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ కేంద్రాన్ని మున్సిపల్ వైస్ చైర్మన్ గోపి, సీపీఐ మండల కార్యదర్శి అబ్రహం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మూఢనమ్మకాలు, సామాజిక ఆర్థిక వివక్షత, కొనసాగుతున్నయనీ వాటిని అరికట్టడంలో ప్రభుత్వాలు విఫలమయ్యాయని విమర్శించారు. అంటరానితనం, చేతబడి, నిరక్షరాస్యత పాతుకుపోయాయని అన్నారు. శాస్త్రీయ సమాజ నిర్మాణం అవసరమని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎంఎల్ ప్రజాపంథా నాయకులు అబ్రహం, భాస్కర్,కుతుబ్, రాజు తదితరులు పాల్గొన్నారు.

వారోత్సవాలు విజయవంతం

ఆత్మకూరు : అగ్నిమాపక వారోత్సవాల సందర్భంగా ఈనెల 14 నుండి 20 వరకు విజయవంతం చేసినట్లు ఆత్మకుర్ అగ్నిమాపక కేంద్రం అధికారి జే. శ్రీనివాసరావు ఒక ప్రకటనలు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చివరి రోజైన గురువారం రోజు ఫైర్ స్టేషన్ నుంచి గాంధీ చౌక్ వరకు ర్యాలీ నిర్వహించడం జరిగిందని గాంధీ చౌక్ నందు వివిధ ప్రజా ప్రతి నిధులు, ప్రజలకు అగ్నిమాపక ప్రమాదాల, నివారణ చర్యల గురించి గురించి తెలియజేయడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ విజయభాస్కర్ రెడ్డి,మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు రవికుమార్ యాదవ్, అగ్నిమాపక సిబ్బంది జె శ్రీనివాస్ రెడ్డి, నరేష్ గౌడ్,సందీప్ కుమార్ రెడ్డి, నరసింహారెడ్డి, భానుచందర్, వెంకట నరసింహ, తదితరులు పాల్గొన్నారు.

ముస్లింలకు ఇఫ్తార్ విందు

నవ తెలంగాణ -పెబ్బేరు

రంజాన్ పవిత్ర మాసాన్ని పురస్కరించుకొని పట్టణ టీఆర్ఎస్ ఆధ్వర్యంలో ముస్లింలకు పండ్లతో ఇఫ్తార్ విందు నిర్వహించారు. గురువారం రాత్రి స్థానిక మజీద్ వద్ద టీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు దిలీప్ కుమార్‌రెడ్డి, మున్సిపల్ చైర్పర్సన్ ఎద్దుల కరుణ శ్రీసాయి ఆధ్వర్యంలో పండ్లు ఫలహారాలతో ఇఫ్తార్ విందు ఇచ్చారు. ఈ సందర్భంగా ముస్లింలకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో మున్సిపల్ పాలకవర్గంతోపాటు పట్టణ టీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

పంచాయతీ సమస్యలు పరిష్కరించాలి

- మండల జనరల్ బాడీ సమావేశాన్ని బహిష్కరించిన సర్పంచులు

నవ తెలంగాణ -పానగల్

గ్రామపంచాయతీలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని పంచాయతీల సంఘం అధ్యక్షుడు కార్యదర్శులు గోపాల్ రెడ్డి వెంకటయాదవ్, గౌరవ అధ్యక్షుడు బాల్యానాయక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం సర్పంచుల సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో సర్పంచ్‌ల నెలకొన్న సమస్యను పరిష్కరించాలని గ్రామపంచాయతీలు చేసిన పనులకు బిల్లులు చెల్లించాలని, పెండింగ్ బిల్లులు చెల్లించాలని డిమాండ్ చేస్తూ నినాదాలు చేశారు. అనంతరం గ్రామపంచాయతీలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని ఎంపీడీవోకి వినతి పత్రాన్ని సర్పంచులు సమర్పించారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ.. గ్రామపంచాయతీలో వివిధ అభివృద్ధి పనులు చేసిన పనికి బిల్లులు రాకపోవడంతో ప్రతి గ్రామపంచాయతీలో ఐదు నుంచి రూ. 15 లక్షల వరకు చేసిన పనులకు పెండింగ్లో బిల్లు ఉందని వారన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి పంచాయతీకి రావాల్సిన పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. గ్రామపంచాయతీలు బిల్లులు చెల్లించకపోతే మే మొదటివారం సంఘం ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా ఉద్యమాలు నిర్వహిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామసర్పంచ్ రంగనాయక్, కిష్టాపూర్ సర్పంచ్ దేవ్ సింగ్, గుబులాపురం సర్పంచ్ రాణి చింతకుంట సర్పంచ్ అనూష, సర్పంచ్ సునీత, తెల్లరాళ్లపల్లి సర్పంచ్ రేణమ్మ, తెల్ల రాలపల్లి తండా సర్పంచ్ శాంతమ్మ, మాందాపూర్ సర్పంచ్ జయరాములు, సర్పంచ్ బాలస్వామి, సర్పంచ్ రాములు పాల్గొన్నారు.

ఉపాధిహామీ పనుల పరిశీలన

నవతెలంగాణ- చిన్నంబావి

మండల పరిధిలోని పెద్దమారులో ఉపాధిహామీ కూలీలు కొలతల ప్రకారం నాలుగు గంటలసేపు పనిచేసి అందుకు సంభందించిన ఫొటోలను ఎన్ఎంఎంఎస్ యాప్‌లో పంపించాలని ఎంపీడీవో ఎస్. రవినారాయణ సూచించారు. గురువారం మండలంలోని పెద్దమారులో జరుగుతున్న ఉపాధిహామీ పనులను పరిశీలించారు. కూలీలకు పలు సలహాలు సూచనలు చేశారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి బి శ్రీనివాసులు, ఈసీ లక్ష్మణ్, టీ.ఏ సురేష్, సీనియర్ మేటియస్. శ్రీనివాసులు, మేటి అంజలమ్మ, ఆటో వెంకటేష్, భగవంతరెడ్డి పాల్గొన్నారు

నిరుపేదలకు పాలిటెక్నిక్ లో ప్రవేశాలు

నవ తెలంగాణ -వనపర్తి రూరల్

హైదరాబాద్‌లోని దుర్గాభాయి దేశముఖ్‌లో డిప్లమో కోర్సు ప్రవేశం కోసం మే 10 లోగా అనాథ నిరుపేద బాలికలు దరఖాస్తూ చేసుకోవాలని జిల్లా సంక్షేమ అధికారి ఉమామహేశ్వర్ రెడ్డి తెలిపారు. పదోతరగతి పూర్తిచేసి తల్లిదండ్రులు కోల్పోయిన బాలికలు తల్లి లేదా తల్లి కోల్పోయిన బాలికలు ఎటువంటి అర్హత పరీక్ష లేకుండా పాలిటెక్నిక్ లో నేరుగాడిప్లొమా కోర్సులో ప్రవేశాలకను కల్పిస్తున్నారని ఆమె తెలిపారు. మూడు సంవత్సరాల పాటు డిప్లమా సివిల్ ఇంజనీరింగ్, డిప్లమా ఇన్ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్, ఇంజనీరింగ్, డిప్లమా ఇన్ కంప్యూటర్ ఇంజనీరింగ్, డిప్లమా ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ కోర్సులకు దరఖాస్తులను సేకరిస్తున్నట్లు ఆమె తెలిపారు. ఆసక్తి అర్హత గల బాల బాలికలు కలెక్టర్ కార్యాలయంలో జిల్లా సంక్షేమ అధికారి కార్యాలయం రూమ్ నెంబర్ 18లో మే 10వ తేదీలోగా దరఖాస్తు లను సమర్పించాలని ఆమె కోరారు.

ప్రగతి విద్యార్థుల ప్రతిభ



నవతెలంగాణ -ఆత్మకూరు

పట్టణంలోని ప్రగతి హైస్కూల్ చెందిన విద్యార్థులు ఇస్కాన్ వారు నిర్వహించిన వాల్యూస్ ఒలంపియాడ్ భగవద్గీత గురించి నిర్వహించిన పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఇస్కాన్ సంస్థవారు ప్రతిభ పత్రాలను అందజేశారు. ఈ ప్రతిభ పత్రాలను విద్యార్థులకు పాఠశాల కరస్పొండెట్ ఫయాజుద్దీన్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిభ చూపిన విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థిని విద్యార్థులు, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

పరిశుభ్రతకు ప్రాధాన్యత



నవ తెలంగాణ- పెబ్బేరు

పరిసరాల పరిశుభ్రతకు ప్రాధాన్య ఇవాలని మున్సిపల్ చైర్మన్ కరుణ శ్రీ సాయినాథ్ అన్నారు. గురువారం పట్టణ పరిధిలోని పదోవార్డులో మున్సిపల్ చైర్‌పర్సన్ ఎద్దుల కరుణశ్రీ సాయినాథ్ అధ్యక్షతన పట్టణ పారిశుధ్య నిర్వహణ కార్యక్రమం నిర్వహించి, పలుచోట్ల ఉన్న రోడ్లు, మురికి కాల్వలు శుభ్రంచేసే కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పట్టణ కౌన్సిలర్లు పద్మావేణు, కో-ఆప్షన్ సభ్యులు ఎండీ ముస్తాక్ మున్సిపల్ మేనేజర్ గణేష్‌బాబు, ఇంజనీర్ యోగేష్ బాబు, మెప్మా సిబ్బంది, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఒకటో తరగతి ప్రవేశమునకు దరఖాస్తుల ఆహ్వానం

నవ తెలంగాణ -వనపర్తి రూరల్

అర్హులైనటువంటి వనపర్తి జిల్లా గిరిజన బాల బాలికలకు హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ బేగంపేట రామంతపూర్ పాఠశాలలో 1 వ తరగతి ప్రవేశం కొరకు అర్హులైన గిరిజన విద్యార్థిని విద్యార్థుల నుండి దరఖాస్తులు జరుగుచున్నయని జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి ఎం శ్రీనివాస్ తెలిపారు. ఆసక్తికరవారు దరఖాస్తు చేసుకోను విద్యార్థిని విద్యార్థులు 01/01/ 2017 నుంచి 31 /12/ 2017 మధ్యకాలంలో జన్మించిన వారు మాత్రమే అర్హులని తల్లిదండ్రుల వార్షిక ఆదాయం గ్రామీణ ప్రాంతాల వారు 150000 ప ట్టన ప్రాంతంలో 200000 ఆదాయం కలిగి ఉండాలని దరఖాస్తు చేసుకొను విద్యార్థిని విద్యార్థులకు 03/05/ 2023 ఉదయం 11 గంటలకు లాటరీ ద్వారా ఎంపిక చేయడం జరుగుతుందిచేయబడుతుందనికుల ఆదాయం ధ్రువ పత్రాలపై అంటే స్టేషన్ చేయించి దరఖాస్తు ఫరాలను గిరిజన అభివృద్ధి అధికారి కార్యాలయం నందు రూమ్ నెంబర్ 118 లో సమర్పించ వలెను మిగతా వివరములకు ఫోన్ ఫోన్ నెంబర్7396707862, 8801403786లకు సంప్రదించవలెనని ఆయన తెలిపారు

ప్రాణాలు హరిస్తున్న ప్రైవేట్ ఆస్పత్రి డాక్టర్ల నిర్వాకం

- పట్టించుకోని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులని ఆరోపణలు
- ప్రవేట్ డాక్టర్లలో.. జవాబుదారితనం లోపించిందా..!



నవ తెలంగాణ - అచ్చంపేట రూరల్

అచ్చంపేట పట్టణం లింగాల చౌరస్తా సమీపంలో ఉన్న భవాని తల్లి పిల్లల హాస్పిటల్ ప్రవేట్ క్లినిక్ లో ఇష్టానుసారంగా ట్రీట్మెంట్‌లు చేస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారని ప్రజల నుంచి సర్వత్ర విమర్శలు అధికంగానే వస్తున్నాయి. ఇదే క్లినిక్ లో ఈ మాసంలోనే బల్మూరు మండలం చెన్నారం గ్రామానికి చెందిన గర్భవతి ఆసుపత్రికి రాగా నవ మాసాలు నిండకుండానే ఆపరేషన్ చేసి శిశు పరిస్థితి విషమంగా మారడం ద్వారా నగరంలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి రేఫర్ చేసి చేతులు దులుపుకున్న ఘటన తెలిసిన విషయం విధితమే. కాగా మధ్యవర్తుల ద్వారా శిశువుకు లక్ష 30 వేల రూపాయలకు బేరం కుదుర్చుకొన్న ఘటన మరువక ముందే అదే ఆసుపత్రిలో సోమవారం బల్మూర్ మండలంలోని కొండనాగుల గ్రామానికి చెందిన రాజు అనే యువకుడు ఫోటోగ్రాఫర్ గుండెలో నొప్పి వస్తుందని భవాని ఆస్పత్రి డాక్టర్ వద్ద ట్రీట్మెంట్ చేయించుకోగా ఏమీ కాదు గ్యాస్ ట్రబుల్, డైజేషన్ ప్రాబ్లం వల్ల పెయిన్ వచ్చిందని మందులు రాసి పంపించడం జరిగిందని కుటుంబ సభ్యులు, ఫోటోగ్రాఫర్ యూనియన్ సభ్యులు ఆరోపించారు. మృతి చెందిన యువకుడు రాజు తన స్వగ్రాపం కొండనాగులకు వచ్చి మాత్రలు వేసుకోగా గుండెపోటు ఎక్కువగా రావడం ద్వారా కుప్పకూలిపోవడం, అదే క్రమంలో అచ్చంపేట ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకొని రాగా గుండెపోటుతో మృతి చెందినట్లు డాక్టర్లు నిర్ధారించడం జరిగిందని తెలిపారు. విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు మంగళవారం ఉదయం భవాని ఆసుపత్రి ముందు ఆందోళన కార్యక్రమం చేపట్టారు. అదే డాక్టరు అచ్చంపేట ప్రభుత్వ ఆసుపత్రిలో విధులు నిర్వహిస్తూ ఓ ప్రైవేటు క్లినిక్ ఏర్పాటు చేసుకొని ఇష్టానుసారంగా ట్రీట్మెంట్ చేస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారని ప్రజల నుంచి విమర్శలు ఉన్నాయి. ఎలాంటి ఘటనలు జరిగిన మధ్యవర్తులతో సెటిల్మెంట్లు చేసుకోవడం ఆ డాక్టర్లకు పరిపాటిగా మారిందని పట్టణ ప్రజలు, గ్రామాల ప్రజలు విస్మయానికి గురవుతున్నారు. ఓ ప్రైవేట్ క్లినిక్ పెట్టుకొని ఇలాంటి ఘటనలు జరుగుతున్నా వైద్య ఆరోగ్యశాఖ ఉన్నత అధికారులు పట్టించుకున్న పాపాన పోలేదని, జిల్లాస్థాయి వైద్యాధికారులు చూసి చూడనట్టు కాసులకు కక్కుర్తి పడి దాటవేత ధోరణి అవలంబిస్తున్నారని ప్రజల నుండి సర్వత్రా విమర్శలు అధికంగా వస్తున్నాయి. ఈ ఘటనపై కూడా మధ్యవర్తుల ఆధ్వర్యంలో 70 వేలకు సెటిల్మెంట్ చేసుకున్నట్టు విశ్వసనీయమైన సమాచారం చక్కర్లు కొడుతోంది. ఒకే నెలలో ఒక శిశువుతో పాటు డాక్టర్ల నిర్లక్ష్యానికి ఫోటోగ్రాఫర్ మృతి చెందినట్లు ఫోటోగ్రాఫర్ల సంఘం యూనియన్ సభ్యులు ఆరోపించారు. ఇలాంటి ఘటనలు పురాణావతం కాకుండా ఇలాంటి ప్రవేట్ క్లినిక్‌లపై ఉన్నత అధికారులు విచారణ చేపట్టి అనుమతులతో పాటు ఆసుపత్రి నిర్వహణకు గాను అన్ని వసతులు కల్పించారా లేదా అనే కోణంలో వైద్య ఆరోగ్యశాఖ అధికారులు క్షుణంగా పరిశీలిస్తే ఇలాంటి ఘటనలు చోటు చేసుకోవని ప్రజలు అభిప్రాయపడుతున్నారు.



రైతులు అభివృద్ధి చెందలన్నదే కేసీఆర్ లక్ష్యం : ఎమ్మెల్యే



నవ తెలంగాణ- కొత్తకోట

రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా వారి అవసరాలను గుర్తించి వారు అభివృద్ధి చెందాలన్నదే సీఎం కేసీఆర్ లక్ష్యమని ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి అన్నారు. మండలంలోని పాలెంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. టీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో సీఎం కేసీఆర్ రైతుల సంక్షేమం కోసం ఎంతగానో కృషి చేస్తున్నారని తెలిపారు. రైతులకుకోసం ఏర్పాటు చేసిన ఈ వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. గత ప్రభుత్వాల హయాంలో రైతులను పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అయ్యాక ముఖ్య మంత్రి కేసీఆర్ రైతులను అన్ని విధాల ఆదుకుంటున్నారని తెలిపారు. పంటలకు గిట్టుబాటు ధర, రైతులకు నాణ్యమైన విత్తనాలు అందించడం వంటి అనేక సంక్షేమ పథకాలను ప్రభుత్వం కల్పిస్తోందని రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీవైస్ చైర్మన్ వామన్‌గౌడ్, ఎంపీపీ గుంత మౌనిక, డీసీసీబీ డైరెక్టర్ కొట్టం వంశీధర్ రెడ్డి, సీడీసీ చైర్మన్ చెన్నకేశవరెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి గాడిల ప్రశాంత్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బాలనారాయన, కొండారెడ్డి, అల్లబాష, నాయకులు మోహన్ కుమార్, మైబు, అలీం, సాయి దాబ రాజు, వెంకటేశ్వర్ రెడ్డి, శ్రీనుజి, రాజు, వెంకటన్న గౌడ్, బాలకృష్ణ రెడ్డి, నాగరాజు, సీఈఓ బాలరాజు, సిబ్బంది శివ, చందు, గ్రామ రైతులు, బిఆర్ఎస్ మండల నాయకులు పాల్గన్నారు.

కానాయపల్లి ఆర్అండ్ఆర్ పనులపై సమీక్ష

నవ తెలంగాణ- కొత్తకోట

మండలంలోని కానాయపల్లి ఆర్అండ్ఆర్ సమస్యలు పరిష్కారంకోసం కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్, ఇరిగేషన్ అధికారులు, తాసిల్దార్‌తో వీడియో కాన్ఫరెన్స్ కాల్‌లో ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి మాట్లాడారు. గత కొన్ని ఏండ్లుగా పెండింగ్లో ఉన్న ఆర్అండ్ ఆర్ సమస్యలు త్వరిగతిన పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు. ఎక్కడ పెండింగ్ ఉంది ఏ సమస్యతో పనులు నిలిచిపోయాయనే విషయాలు తెలుసుకొని పరిష్కరించే దిశగా పని చేయాలని ఎమ్మెల్యే అధికారులకు సూచించారు. ఆర్అండ్ఆర్ సెంటర్లో పనులు పూర్తి కాకుండా పెండింగ్లో ఉన్నవి వెంటనే పూర్తి చేయాలని సూచించారు. నిర్వాసితుల సమస్యలు పరిష్కరించే దిశగా ప్రభుత్వం పని చేస్తుందన్నారు.

వరి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించండి

వనపర్తి : వరి కొనుగోలు కేంద్రలను తక్షణమే ప్రారంభించి రైతులకు న్యాయం చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి ఎండీ జబ్బార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వరి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని కోరుతూ జాయింట్ కలెక్టర్ వేణుగోపాల్‌ను, సివిల్ సప్లై డీఎం కొండలరావును కలిసివినతి పత్రాలు అందజేశారు. జిల్లాల్లో వరికొనుగోలు కేంద్రాలు తక్షణమే ఏర్పాటు చేసి రైతు వద్ద నుంచి వడ్లను కొనాలని కోరారు. కొనుగోలు కేంద్రాల వద్ద మంచినీటి సౌకర్యం ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా కార్యదర్శి పరమేశ్వరాచారి పాల్గొన్నారు.



బాధిత కుటుంబాలకు ఆర్థికసాయం

నవ తెలంగాణ- కొత్తకోట

మండలంలోని పాలెం గ్రామానికి చెందిన లక్ష్మయ్య కూతురు భారతి వారంరోజుల క్రితం మృతి చెందింది. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి గ్రామానికి చేరుకొని వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలపి రూ.10వేలు ఆర్థికసాయం చేశారు.

అలాగే ఇదేగ్రామానికి చెందిన కురుమూర్తి కూతురు చిన్నారి వర్షిణి ప్రమాదంలో మృతి చెందింది. వారి కుటుంబాన్ని ఎమ్మెల్యే ఆల పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలిపి రూ.10 వేలు ఆర్థిక సహాయం చేశారు. ఎమ్మెల్యేతోపాటు జెడ్పీ వైస్‌చైర్మన్ వామన్‌గౌడ్, ఎంపీపీ గుంత మౌనిక, డీసీసీబీ డైరెక్టర్ వంశీదంరెడ్డి, సీడీసీ చైర్మన్ చెన్నకేషవ రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి గాడిల ప్రశాంత్, బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి అమ్మపల్లి బాలకృష్ణ, మైబు, మోహన్, అలిమ్ తదితరులు పాల్గొన్నారు.

ఐకేపీ, వీవోఏల సమస్యలు పరిష్కరించాలి



నవ తెలంగాణ- కొత్తకోట

తెలంగాణ రాష్ట్రంలో గ్రామీణ పేదరిక నిర్మూలనకోసం గ్రామ సంఘాల సహాయకులుగా పనిచేస్తున్న ఐకేపీ, వీవోఏల సమస్యలు పరిష్కరించాలని కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు వేముల శ్రీనివాస్ రెడ్డి డిమాండ్ చేశారు. కొత్తకోటలోని ఐకేపీ కార్యాలయం ఎదుట నిరవధిక సమ్మెలో గురువారం ఆయన పాల్గొని సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రవ్యాప్తంగా 17600 మందితో గ్రామాలలో వీవోఏలా చేత వెట్టిచాకిరి చేయిస్తుందని మండిపడ్డారు. వీరికి కష్టానికి పడ్డఫలితం దక్కడం లేదని కేవలం 3900 మాత్రమే గౌరవ వేతనం ఇస్తున్నారని కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని ఐకేపీ, వీవోఏలను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. అర్హులైన వీవోఏలను సీసీవోలుగా ప్రమోషన్ కల్పించాలని డిమాండ్ చేశారు. వారిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. వీవోఏలకు 10 లక్షల సాధారణ బీమా ఆరోగ్య బీమా సౌకర్యం కల్పించాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం వారి న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో కిసాన్ కాంగ్రెస్ నాయకుడు దంతనూరు నాగన్న, ఐకేపీ, వీవోఏల అధ్యక్షుడు డి.నర్సింహులు, ఉపాధ్యక్షుడు అరుణ, ప్రధాన కార్యదర్శి శ్రీలత, కో-శాధికారి శ్రీనివాసులు, పల్లవి,అంజనమ్మ మంజు లత, శిరీష, శారద, శ్రీ వాణీ, నీరజా, లావణ్య, పుష్పాలత, శిరీష తదితరులు పాల్గొన్నారు.

పెబ్బేరు: సమస్యల పరిష్కారం కోసం వీవోఏలు సమ్మెను కొనసాగిస్తున్నారు. పెబ్బేరు మండల మహిళా సమాఖ్య కార్యాలయం ముందు పెబ్బేరు మండల వీవోఏలు రాష్ట్రవ్యాప్తంగా నిరవధిక సమ్మె చేయటం జరిగింది. ఈ సమ్మెను ఉద్దేశించి యూనియన్ మండల అధ్యక్షుడు శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మా యొక్క న్యాయపరమైన డిమాండ్లను పరిష్కరించా లంటూ నేటికీ నాలుగోరోజూ సమ్మె కొన సాగించారు. ఈ సమ్మెలో పాల్గొన్న వీవో ఏలు అలివేల,రాఘవేంద్ర, రాణి, మౌనిక, నాగన్న, గ్రామ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

ఆత్మకూరు: గత కొన్ని రోజులుగా నిర్వహిస్తున్న వీవోఏల సమ్మెకు కాంగ్రెస్ సంపూర్ణ మద్దతు ఇచ్చింది. ఈ సందర్భంగా గురువారం అమరచింత పట్టణంలోని ఐకేపీ కార్యాలయం వద్ద జరిగిన సమ్మెలో కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి అయుబ్‌ఖాన్ మాట్లాడుతూ.. వీవోఏలకు ఉద్యోగ భద్రత కల్పించాలని, కనీస వేతనం రూ. 26వేలు ఇవ్వాలని, సాధారణ బీమా రూ.10 లక్షలు సౌకర్యం కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు మహేందర్‌రెడ్డి,పట్టణ అధ్యక్షుడు అరుణ్ కుమార్, హనుమంతునాయక్, మాధవి, రజిత తదితరులు పాల్గొన్నారు.

వనపర్తి : ఐకేపీ, వీవోలను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలోని మండల మహిళా సమాఖ్య కార్యాలయం ఎదుట, గోపాలుపేట మహిళా సమాఖ్య ఆఫీసు దగ్గర గోపాల్ పేట మండలం మండల మహిళా సమాఖ్య కార్యాలయం ఎదుట ఐకెపి వివోఏ ఉద్యోగులు చేపట్టిన నిరవధిక సమ్మె గురువారానికి నాలుగో రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా పుట్ట ఆంజనేయులు మాట్లాడుతూ దీర్ఘకాలికంగా పెండింగ్లో ఉన్న ఐకెపీ, వీవోఏల సమస్యలు పరిష్కరించాలన్నారు. కనీస వేతనం రూ. 26,000 ఇవ్వాలని, 10 లక్షల సాధారణ భీమా, ఆరోగ్య బీమా సౌకర్యం కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఐకెపీ, వీవోఏ ఉద్యోగుల సంఘం మండల కార్యదర్శి పి.రాందాస్ నాయక్, మండలం అధ్యక్షుడు సత్యనారాయణ, కో-శాధికారి బాలస్వామి, నాయకులు బాలునాయక్, మంజుల, పి.జ్యోతి, జీవిత, సరిత, వెంకటేష్, ఎం.కురుమయ్య బాలరాజు పాల్గొన్నారు.



వరి కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

నవ తెలంగాణ -వీపనగండ్ల

మండల పరిధిలోని సంగినేనిపల్లి వీపనగండ్ల కల్వరాల పుల్గర్ చర్ల రంగవరం గ్రామాల్లో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసే వరి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించనున్నట్లు ఏపీఎం రాజశేఖర్, మహిళా సమైక్య మండల అధ్యక్షురాలు శాంతమ్మ గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మండలంలోని జెడ్పీటీసీ, తదితులు పాల్గొన్నారు.

బాధితుడికి పరామర్శ

నవ తెలంగాణ- కొత్తకోట

కొత్తకోట మండలం కనిమెట్ట గ్రామానికి చెందిన శంకరంపేట బొగ్గు కొండన్న మోటార్ సైకిల్ పై బీచుపల్లి ఆంజనేయస్వామి దర్శించుకొని తిరిగి గ్రామానికి వస్తుండగా పెబ్బేరు మండలం మాలపల్లె స్టేజి వద్ద ప్రమాదవశాత్తు బైకు అదుపుతప్పి కింద పడటంతో కాలుకు ఫ్రాక్చర్ అయింది. వెంటనే స్థానికులు గుర్తించి అంబులెన్స్‌లో వనపర్తి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు గ్రామ బీఆర్ఎస్ అధ్యక్షుడు కోటేశ్వర్‌రెడ్డి హాస్పిటల్‌కు చేరుకొని బాధితుడిని పరామర్శించి మెరుగైన చికిత్స అందించాలని వైద్యులను కోరారు. వీరితోపాటు మండల ఎస్సీసెల్ అధ్యక్షుడు దూత మన్నెంకొండ, బోయ నాగరాజు, కావలి విష్ణు, మహేష్, శ్రీహరి, బోయ శ్రీను, నాని, ఫొటోగ్రాఫర్ రవి, దూత రాము ఉన్నారు.

ఫైరింగ్‌పై పోలీసు అధికారులకు శిక్షణ



వనపర్తి రూరల్ : జిల్లాలోని పోలీసు అధికారులు సిబ్బంది విధి నిర్వహణలో ఉపయోగించే ఆయుధాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని ఆయుధాలను క్రమంతప్పకుండా శుభ్రపరచుకోవాలని గురువారం పోలీస్ అధికారులకు ఇబ్బందికి ఫైరింగ్‌పై మూడు రోజులపాటు శిక్షణ ఇచ్చినట్లు ఎస్పీ రక్షితకే మూర్తి నాయుడు అన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. జిల్లా పరిధిలోని పోలీసు అధికారులు సిబ్బంది తమ విధుల్లో వినియోగిస్తున్న ఆయుధాల పనితీరుపై పరిజ్ఞానం పెంపొందించుకోవాలని అన్నారు. ఈ ఫైరింగ్ ప్రాక్టీసులో పోలీసులు వారి విధుల్లో వినియోగించే ఆయుధాలతో ఫైరింగ్ ప్రాక్టీసు చేయించారు. ఒక్కొక్కరికి పది రౌండ్ల ఫైరింగ్ చేసే అవకాశం కల్పించారు. అదేవిధంగా ఫైరింగ్ ప్రతిభను కనబర్చిన పోలీసు అధికారులు, సిబ్బందిని ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అడిషనల్ ఎస్పీ షాకీర్ హుస్సేన్, డీఎస్పీ ఆనందరెడ్డి, సీఐ రత్నం పాల్గొన్నారు.

రంజాన్ కానుకల పంపిణీ



ఆత్మకూరు: రాష్ట్ర ప్రభుత్వం అందించే రంజాన్ కానుకలను కలెక్టర్ తాసిల్దార్ కార్యాలయంలో గురువారం రాత్రి తహసీల్దార్ ఎన్ సిందుజ ఆధ్వర్యంలో లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ గాయత్రి రవికుమార్, వైస్ చైర్మన్ విజయభాస్కర్ రెడ్డి, ఎంపీపీ బంగారు శ్రీనివాసులు, వైస్ ఎంపీపీ కోటేశ్వర్, సింగిల్ విండో చైర్మన్ గాడి కృష్ణమూర్తి, లక్ష్మీకాంత్ రెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్లు తబ్సుమ్ బేగం, కో-ఆప్షన్ సభ్యులు, వివిధ గ్రామాల సర్పంచులు , ఎంపిటిసిలు, కమిషనర్, మైనార్టీలు అన్వర్ పాష, మహిమద్, జబ్బార్ తదితరులు పాల్గొన్నారు.

ముస్లింలకు ఇఫ్తార్ విందు

ఆత్మకూరు : ఆత్మకూరు పట్టణంలోని సాయి ఫంక్షన్ హాల్ నందు బుధవారం సాయంత్రం రాష్ట్ర ప్రభుత్వం తరపున ముస్లిం సోదరులకు ఇచ్చే ఇఫ్తార్ విందులు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహర్‌రెడ్డి హాజరైయ్యారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ నాయకులు దేవర మల్లప్ప, మున్సిపల్ చైర్మన్ గాయత్రి రవికుమార్ వైస్ చైర్మన్ విజయభాస్కర్‌రెడ్డి, టీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, మండల పరిషత్ అధ్యక్షులు బంగారు శ్రీనివాసులు, ఉపాధ్యక్షుడు కోటేశ్వర్ సింగిల్ షోర్ చైర్మన్ గాడి కృష్ణమూర్తి లక్ష్మీకాంత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
నాగర్‌కర్నూలు
3
శుక్రవారం 21 ఏప్రిల్ 2023

పౌష్టికాహారం పంపిణీలో నిర్లక్ష్యం వహించొద్దు

• మున్సిపల్ చైర్మన్ నరసింహ గౌడ్



నవ తెలంగాణ -అచ్చంపేట

అంగన్వాడీ కేంద్రాల ద్వారా ప్రభుత్వం పంపిణీ చేస్తున్న పౌష్టికాహారం పంపిణీలో అంగన్వాడీటీచర్లు, సూపర్వైజర్లు నిర్లక్ష్యం వహించొద్దని మున్సిపల్ చైర్మన్ నరసింహగౌడ్ సూచించారు. గురువారం మున్సిపల్ కార్యాలయంలో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు.. మహిళల్లో రక్తహీనత నివారణకోసం ప్రభుత్వం వివిధ రకాలుగా చర్యలు తీసుకుంటుందని బోశిక ఆహారంతో కూడిన లడ్డులు పంపిణీ చేస్తూ రక్తహీనత నివారణకు అంగన్వాడీ టీచర్లు కృషి చేయాలన్నారు. అదేవిధంగా నేటి బాలలే రేపటిపౌరులు వాళ్లను ఆరోగ్యంగా ఎదిగేవిధంగా వారి వయస్సుకు తగ్గబరువు ఎత్తు ఉండేవిధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రధానంగా చిరుధాన్యాల గురించి బాలికలకు అవగాహన కల్పించాలని తెలిపారు. ప్రాజెక్టు సీడీపీవో దమయంతి మాట్లాడుతూ.. ప్రతి ఏడాది మార్చి, ఏప్రిల్ మాసాలలో పోషక అభియాన్ అనే కార్యక్రమం ద్వారా మహిళలకు గర్భిణులకు, కిషోర బాలికలకు పోషకఆహారంపై అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. పోషకాహార పంపిణీపై సూపర్వైజర్లు పర్యవేక్షణ నిరంతరంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో బలరాంనాయక్, సూపర్వైజర్లు విజయ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా చంద్రబాబు జన్మదినం

• రోగులకు, పండ్లు బ్రెడ్లు పంపిణీ



నవ తెలంగాణ -అచ్చంపేట

తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు టీడీపీ నియోజకవర్గ ఇన్చార్జి డాక్టర్ టి. మోపతయ్య ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. కేక్‌కట్ చేసి స్వీట్‌లు పంచి పెట్టారు. స్థానిక భ్రమరాంబ దేవి దేవాలయంలో నారా చంద్రబాబు నాయుడు పేరు మీద అర్చన చేశారు. స్థానిక ప్రభుత్వ ఏరియా దవాఖానాలో రోగులకు పండ్లు, బ్రెడ్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ పార్టీ సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకులు వెంకటరమణ, ఆర్. కాశన్న మల్లేష్‌ముదిరాజ్, నకిరికంటి నిరంజన్, భరపట్టి బాబు, ఆర్.ఆంజనేయులు, జన్యనాయక్, తిరుపతయ్య తదితరులు పాల్గొన్నారు.

కందనూలు: తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు జన్మదిన వేడుకలను టీడీపీ మాజీ జిల్లా అధికార ప్రతినిధి రమేష్ కొప్పుల ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఎస్సీ కాంప్లెక్స్ వద్ద టీడీపీ నాయకులు కేక్‌కట్ చేసి జన్మదినాన్ని ఘనంగా చేసుకున్నారు. ఈ సందర్భంగా రమేశ్‌కొప్పుల మాట్లాడుతూ.. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి చేసిన ఘనత చంద్రబాబు నాయుడు గారికి దక్కుతుందని తెలిపారు. రాబోయే రోజుల్లో తెలుగు రాష్ట్రాల్లో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి డి బాలకృష్ణ, జిల్లా మాజీ ఆర్గనైజింగ్ సెక్రటరీ జాఫర్, జిల్లా మాజీ ఉపాధ్యక్షుడు రాము, జిల్లా కార్యవర్గ సభ్యులు శ్రీరాం, శివనాగరాజు, వనపట్ల కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

ముస్లింలకు నిత్యావసర సరుకుల పంపిణీ

నవతెలంగాణ : అచ్చంపేట

రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని అమ్రాబాద్ మండలం వటువర్లపల్లి గ్రామ సర్పంచ్ చత్రునాయక్ తన సొంత ఖర్చులతో రంజాన్ పండుగ కానుకగా 9రకాల సరుకులను గురువారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సర్యానాయక్, వార్డ్‌సభ్యులు శ్రీనునాయక్, భరత్, రమేష్, యూత్ ప్రెసిడెంట్ సాదిక్, సూర్యం, కృష్ణయ్య, రాజు, జహంగీర్, కరీం బాబా, శివరాంజీ, గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు పాల్గొన్నారు.

అక్రమాలకు పాల్పడుతున్న ఉపాధ్యాయుడిపై చర్యలు తీసుకోవాలి



తిమ్మాజిపేట : మండల పరిధిలోని లోట్లోని తండా ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో పనిచేసే ఎస్. సాయిరెడ్డి ఎస్‌జీటీ ఉపాధ్యాయుడు 2022 మే నెలలో జరిగిన ఇంటర్ పబ్లిక్ పరీక్షల్లో ఇన్విజిలేషన్ డ్యూటీ చేయకున్నా14రోజులు విధులు చేసినట్లుగా దొంగఅటెండెన్స్ సర్టిఫికెట్ సృష్టించుకొని అధికారులను తప్పుతో వ పట్టించి(మిస్‌గైడ్‌చేసి) దానిపై సంపాదిత సెలవులు పొందారని యూటీఎఫ్ మండల అధ్యక్షుడు ఎండీ నసీర్, పీఆర్టీయూ అధ్యక్షుడు రమేష్ నాయక్, టీపీయూఎస్ మండల అధ్యక్షుడు వేణుగోపాల్, బీసీటీఏ మండల అధ్యక్షుడు జహీరోద్దీన్, టీఎస్‌యూటీఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, పీఆర్ టీయూ మండల నాయకులు సుధాకర్‌గౌడ్ తెలిపారు. అక్రమంగా పొందిన ఇట్టి సంపాదిత సెలవులను రద్దుచేసి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని సంఘం నాయకులు డిమాండ్ చేశారు. దీంతోపాటుగా తన సర్వీస్ కాలంలో గతంలో ఇలాంటి వివిధ నకిలీ ధ్రువపత్రాలు సృష్టించుకొని అనేక సంపాదిత సెలవులు పొందారని వారు ఆరోపించారు. గతంలో పొంది న సంపాదిత సెలవుపై సమగ్రవిచారణ జరిపించాలని వారు ఎంఈవోకి ఇచ్చి న వినతిపత్రంలో డిమాండ్ చేశారు. వీరిపై సంపాదిత సెలవులు రద్దు చేసి వారిపై చర్యలు తీసుకోకపోతే ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తామని వారు అన్నారు.

బాధిత కుటుంబానికి ఎల్‌వోసీ అందజేత

నవతెలంగాణ -పెద్దకొత్తపల్లి

మండల పరధిలోని తిర్నంపల్లి గ్రామానికి చెందిన ఎం.బిచ్చయ్య అనే వ్యక్తి అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాద్ నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ విషయాన్ని ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి దృష్టికి తీసుకువెళ్లగా ఆయన వెంటనే స్పందించి మెరుగైన వైద్యంకోసం సీఎం ఆర్‌ఎఫ్ పథకం కింద రూ. లక్షా ఎల్‌వోసీని మంజూరు చేయించి గురువారం బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. తమ వినతిని మన్నించి చొరవ తీసుకుని రూ. లక్షా ఎల్‌వోసీని మంజూరు చేయించినందుకు ఎమ్మెల్యేకు కుటుంబసభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

కంటివెలుగును సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ- వంగూరు

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటివెలుగు కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగపర్చుకోవాలని ఎమ్మెల్యే గువ్వల బాలరాజు అన్నారు. సర్పంచ్ వేముల శిరీష ఆధ్వర్యంలో గురువారం మండలంలోని తిప్పారెడ్డిపల్లిలో రెండో విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ కంటి పరీక్షలు చేయించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ లక్ష్మమ్మ జిల్లా కో-ఆప్షన్ సభ్యులు అమీద్, మండల అధ్యక్షుడు కృష్ణారెడ్డి, సింగిల్ విండో చైర్మన్ సురేందర్‌రెడ్డి, లాల్‌యాదవ్, వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.



మహనీయుల జాతరను జయప్రదం చేయండి

నవతెలంగాణ- పెద్దకొత్తపల్లి

ఈ నెల 25న కొల్లాపూర్ పట్టణంలో జరిగే మహనీయుల జయంతి ఉత్సవాల సందర్భంగా ధూందాం కార్యక్రమాన్ని నిర్వ హించడం జరుగుతుందని ఈ ధూం ధాం కార్యక్రమాలు విజయవంతం చేయాలని తెలంగాణ దండోరా వ్యవస్థాపక అధ్యక్షుడు మీసాల రాము మాదిగ కోరారు. గురువారం మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్లో మహనీయుల జాతర ధూంధాం కార్యక్ర మాల వాల్ పోస్టర్లను ఎస్సై రాముయాదవ్ విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ దండోరా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కల్మూరి రాములు మాదిగ, రాష్ట్ర కార్యదర్శి మంతటి గోపి మాదిగ, తెలంగాణ జానపద కళాకారుల సంక్షేమ సంఘం సభ్యుడు కాటేపాగ నరసింహ, రామకృష్ణ, నరసింహ, యాదగిరి, పర్వతాలు, గడ్డం సుభాష్, జోగుజ్యోతి తదితరులు పాల్గొన్నారు.



కనీస వేతనం రూ. 26వేలు చెల్లించాలి



తెలకపల్లిలో..



వంగూరులో:

• సీపీఎం మండల కార్యదర్శి గోపాస్ లక్ష్మణ్

• నాల్గో రోజుకుచేరుకున్న వీవోఏల నిరవధిక సమ్మె

నవతెలంగాణ- తెలకపల్లి

వీవోఎల సమస్యలను వెంటనే పరిష్కరించి వారికి కనీస వేతనం నెలకు రూ. 26 వేలరూపాయలు చెల్లించాలని సీపీఎం మండల కార్యదర్శి గోపాసు లక్ష్మణ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం మండల కేంద్రంలో కొనసాగుతున్న సమ్మెకు మద్దతు ప్రకటించి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గత 4రోజులు నుంచి వీవోఏలు రాష్ట్ర వ్యాప్తంగా సమ్మె చేస్తుంటే ప్రభుత్వం ఎందుకు స్పందించడం లేదని అయన ప్రశ్నించారు.18సంవత్సరాల నుంచి మహిళా సంఘాలకు వీవోఏలు ఆర్థికంగా, సామజికంగా సేవలు అందిస్తుంటే వారికీ ప్రభుత్వం కనీస వేతనం ఇవ్వకపోవడం సిగ్గుచేటని విమర్శించారు. ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే స్పందించి వీవోఏల న్యాయబద్ధమైన సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి జి లక్ష్మణ్‌తో పాటు బాబు, కాశన్న, మండల అధ్యక్షురాలు నాగలక్ష్మి, కార్యదర్శి సుధ, కో-శాధికారి మల్లేష్, ఖాజాజి, నీలమ్మ, పరహతు బేగం, గిరిజ, రామకృష్ణ పాల్గొన్నారు.

వంగూరు: వీవోఎల సమస్యలను వెంటనే పరిష్కరించి వారికి కనీస వేతనం నెలకు రూ. 26 వేలరూపాయలు ఇవ్వాలని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ డిమాండ్ చేశారు. మండలంలో ఐకెపీ, వీవోఏలు ఉద్యోగులు చేపట్టిన సమ్మెకు గురవారం ఆయన సంపూర్ణ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సీఎం కేసీఆర్ ఐకేపీ, వీవోలను ఉద్యోగులకు ఎన్నికల ముందు ఇచ్చిన హామీని అమలు చేయడంలో జాప్యం చేస్తున్నారని అన్నారు. ఇప్పటికైనా సీఎం స్పందించి ఉద్యోగుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు పండిత్‌రావ్, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు గువ్వ శివశంకర్, వంగూరు జనార్ధన్, సీనియర్ నాయకులు చంద్రయ్య, గఫుర్, వార్డు మెంబర్ గువ్వ శ్రీశైలం, జంగయ్య, నాయకులు శేఖర్, కార్యకర్తలు పాల్గొన్నారు.

తాడురు: వీవోఏలను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించాలని కేవీపీఎస్ జిల్లా అధ్యక్షుడు అంతటి కాశన్న డిమాండ్ చేశారు. బుధవారం మండల కేంద్రంలో ఐకేపీ, వీవోఏలు నిర్వహిస్తున్న నిరవధిక సమ్మె నాల్గో రోజుకు చేరుకుంది. ఈ సమ్మెలో ఆయన పాల్గొని ఆయన మాట్లాడుతూ.. వీవోఏలను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించి కనీస వేతన రూ. 26వేలు ఇవ్వాలన్నారు. వీవోలకు గుర్తింపు కార్డులు ఇవ్వాలని పనిభారం తగ్గించాలని, ప్రమాద బీమా రూ.10 లక్షలు ఇవ్వాలని, ఆన్లైన్ పనులు రద్దు చేయాలని డిమాండ్ చేశారు. వీవోల సమస్యలు వెంటనే పరి ష్కరించాలని పరిష్కరించకపోతే ఈ సమ్మె నిరవధికంగా కొనసాగుతుందని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. అదేవిధంగా ప్రభుత్వం వెంటనే స్పందించి వీవోఏల న్యాయబద్ధమైన సమస్యలను పరిష్కరించాలని బీఎస్పీ పార్టీ మండల అధ్యక్షుడు బొందల లక్ష్మణ్‌డిమాండ్ చేశారు. గురువారం మండలంలో ఐకేపీ, వీవోఏలు ఉద్యోగులు చేపట్టిన సమ్మెకు మద్దతు తెలిపి మాట్లాడారు.. వీవోఏలను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించి వారికి గౌరవ వేతనం రూ.26 వేలు రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి కోట్ల బాలు, మండల ప్రధాన కార్యదర్శి బరిగెల మహేష్, మండల అధ్యక్షుడు రమేష్, పరశురాములు, రాకేష్, జిలేఖ, లక్ష్మి, రజిత, యాదమ్మ తదితరులు పాల్గొన్నారు.

పెద్దకొత్తపల్లి: అర్హులైన వీవోలను సీసీలుగా గుర్తించాలని దళిత హక్కుల సంఘం జిల్లా కార్యదర్శి బండి లక్ష్మి పతి, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి పిజ్జాశ్రీనివాసులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో తమ హక్కుల కోసం వీవోఏల నిరవధిక సమ్మె గురువారం నాటికి నాల్గోరోజుకు చేరుకుంది. వీవోఏల నిరవధిక సమ్మెకు మద్దతుగా దళిత హక్కుల నాయకులు, ఏఐటీయూసీ సంఘం నాయకుడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. సమాన పనికి సమాన వేతనం ఇవ్వడం లేదని వీరికి నెలకు రూ. 26 వేల వేతనం ఇవ్వాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు వెంకటయ్య జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సాయిప్రకాష్, మండల అధ్యక్షుడు సావిత్ర మ్మ నవనీత సురేఖ, నజియా, వెంకటస్వామి, రాజు, కురుమయ్య, గోపాలు పాల్గొన్నారు.

తిమ్మాజీపేట: వీవోఏల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ మండల కేంద్రంలో వీవోఏలు గురువారం ఒంటికాళ్లపై నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా అధ్యక్షురాలు సుమలత మాట్లాడుతూ.. చాలిచాలని వేతనాలతో 15సంవత్సరాల నుంచి చాలా ఆర్థికంగా ఇబ్బందులు పడుతు న్నామని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. తమ సమస్యలు పరిష్కరించేంతవరకు తమ పోరాటం కొనసా గిస్తామని ఆమె హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాలకు చెందిన వీవోఏలు కళావతి, జ్యోతి, యాదమ్మ, కల్యాణ్, నరేందర్, సుజాత, నాగమణి, లక్ష్మి, సుజాత, నర్మద, శ్రీను పాల్గొన్నారు.



తాడురులో..

అగ్ని ప్రమాదాలపై అప్రమత్తంగా ఉండాలి

నవతెలంగాణ- కొల్లాపూర్



అగ్ని ప్రమాదాలపై ప్రజలలో చైతన్యం వచ్చినప్పుడే ఆస్తి ప్రాణనష్టాన్ని అరికట్టవచ్చని శ్రీ గాయత్రీ ఎడ్యుకేషన్స్ చైర్మన్ సూరగౌని శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. గురువారం అగ్నిప్రమాద వారోత్సవాల ముగింపు సందర్భంగా వారు స్టేషన్‌ఫైర్ అధికారి జీవీ నరసింహారావు ఎల్‌ఎఫ్‌వో సురేష్‌కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి డి. శ్రీకాంత్‌తో కలిసి వారోత్సవాల ముగింపు పోస్టర్‌ను విడుదలచేశారు. ఈ సందర్భంగా సూరగౌని శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడారు.. ప్రజలు అగ్ని ప్రమాదాలపై అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ప్రతి సంవత్సరం ఏప్రిల్ 14 నుంచి 20 వరకు దేశవ్యాప్తంగా అగ్నిమాపక దళ వారోత్సవాలు నిర్వహిస్తారని, కర్తవ్య నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన అగ్నిమాపక దళ సిబ్బందికి జోహార్లు అర్పించి, వారి ఆత్మ శాంతికి ప్రార్థించి, అగ్ని ప్రమాదాలు జరగకుండా ప్రజలు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి ప్రచారంచేసి ప్రజలను చైతన్యవంతులను చేయడమే ఈ వారోత్సవాల ముఖ్యఉద్దేశమని తెలిపారు. ప్రతి ఒక్కరూ ఫైర్ సేఫ్టీని పాటించి ఉత్సాదకతను పెంచాలని, అగ్నిమాపక దళం వారి సూచనలను, అగ్ని ప్రమాద నివారణ పద్ధతులను, జాగ్రత్త చర్యలను పాటించి అగ్నిప్రమాదాలను నివారిం చాలన్నారు. హాస్పిటల్స్, షాపింగ్ మాల్స్ స్కూల్స్, ప్రజలు ఎక్కువగా ఉండే ఇతర బహిరంగ ప్రదేశాలలో అవసరమైన ప్రదేశాలలో ఫైర్ అలారంలు, ఫైర్ స్మోక్ డిటెక్టర్లను ఏర్పాటు చేయాలని, అగ్ని ప్రమదం జరిగితే వెంటనే 101 నెంబర్‌కి ఫోన్ చేసి సమాచారం అందించాలని తెలిపారు.

బీసీబంధు పథకాన్ని అమలు చేయాలి



నవతెలంగాణ- కందనూలు

బీసీబంధు పథకాన్ని వెంటనే అమలుచేసి బీసీసబ్‌ప్లాన్ అమల్లోకి తీసుకురావాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కుంభం మల్లేష్ గౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం జిల్లా కేంద్రంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా కార్యాలయంలో బీసీ ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ ఆవిర్భవించినప్పటి నుంచి అధికారాన్ని అనుభవిస్తున్న ప్రభుత్వం రాష్ట్రబడ్జెట్‌లో బీసీలకు కేవలం 3శాతం మాత్రమే కేటాయించిందని ఆయన మండిపడ్డారు. వెంటనే బీసీ బంధుపథకాన్ని ప్రారంభించి బీసీ సబ్‌ప్లాన్ తీసుకురావాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బీసీల జీవితాలతో ప్రభుత్వం చెలగాటమా డుతోందన్నారు. స్థానిక సంస్థల్లో బీసీలకు 34శాతం ఉన్న రిజర్వేషన్లను కేసీఆర్ ప్రభుత్వం 18శాతానికి తగ్గించిందన్నారు. రాష్ట్రంలో బీసీ జనాభా 64శాతం ఉంటే కేబినెట్లో కేవలం ముగ్గురు మాత్రమే మంత్రి పదవులు ఇచ్చారని అన్నారు. దళిత బంధు తరహాలో బీసీబంధు పథకాన్ని ప్రారంభిస్తామని అసెంబ్లీ వేదికగా హామీ ఇచ్చిన కేసీఆర్ దాన్ని మర్చిపోయారు. ఇప్పటికైనా బీసీబంధు పథకాన్ని వెంటనే అమలుచేసి బీసీసబ్‌ప్లాన్ అమ ల్లోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు పెద్దయ్యయాదవ్, ఉమ్మడి పాలమూరు జిల్లా అధ్యక్షుడు కాళ్ల నిరంజన్, జిల్లా కన్వీనర్ ఎం రవీందర్‌గౌడ్, జిల్లా యువసేన అధ్యక్షుడు నేషలక్ష్మయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్లు, పట్టణ అధ్యక్షుడు కొత్త శ్రీనివాసులు, జిల్లాబీసీ రైతు విభాగం అధ్యక్షుడు నిరంజన్‌యాదవ్, ఉపాధ్యక్షుడు సుధా కర్‌గౌడ్, తిరుపతయ్య, రామకృష్ణగౌడ్, గంగోజి పరమేష్, చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

ఇంటింటికీ సీపీఐ ప్రజా పోరు యాత్ర

• సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఏం బాలనరసింహ

నవతెలంగాణ - తిమ్మాజిపేట

ప్రశ్నించే ప్రతిపక్షాల గొంతులను నొక్కుతున్న బీజేపీ, ఎన్‌డీఏ, కేంద్ర ప్రభుత్వం అని సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఏం బాలనరసింహ అన్నారు. గురువారం ఇంటింటికీ సీపీఐ ప్రజా పోరుయాత్ర నాల్గోరోజు మండలంలోని నేరళపల్లికి చేరుకున్నది. అనంతరం నేరలపల్లిలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. అంబేద్కర్ రాజ్యాంగ పరిరక్షణకై సీపీఐ ఇంటింటికీ పోరుపోయాత్ర ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న బీజేపీ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పాలని ఆయన కోరారు. ప్రతిపక్ష నాయకులను గొంతులు నొక్కడంగా పెట్టుకున్నారని ప్రధాన ప్రతిపక్షం కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీని ఎంపీ సభ్యత్వాన్ని రద్దు చేయడం ఎంతవరకు సమంజసమని అన్నారు. నిత్యం ప్రజల పక్షాన పోరాడే భారత కమ్యూనిస్టు పార్టీ సీపీఐ ఎలక్షన్ కమిషన్‌తో కుమ్మకై సీపీఐ జాతీయ హోదాను రద్దు చేస్తూ ఉత్తర్వులు జారీచేయడం హేయమైన చర్య అని అన్నారు. భారత కమ్యూనిస్టు పార్టీ కాంగ్రెస్ దేశ స్వతంత్ర కోసం ఎంతోమంది పార్టీ కార్యకర్తల ప్రాణ త్యాగఫలితంగా బ్రిటీష్ పాలకులను ఎదిరించి పోరాడి ప్రాణ త్యాగం చేసి తెచ్చుకున్న భారతదేశ స్వతంత్ర పోరాటంలో బీజేపీ పాత్ర కొంత అయినా ఉందా అని అన్నారు. ప్రాణాలు ఇచ్చింది కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తలు కాంగ్రెస్ కార్యకర్తలను తప్ప దేశ స్వతంత్ర పోరాటం కోసం బీజేపీ ఏమైనా త్యాగం చేసిందా అని అన్నారు. ఇంటింటికీ సీపీఐ పాదయాత్రను ముగించుకొని భారీ బహిరంగ సభల తోటి ప్రభుత్వానికి కనువిప్పు కలిగించేలా ఉద్యమాలను నిర్వహిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు వి, వెంకటయ్య, మారేడు శివశంకర్ ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి, సీపీఐ మండల కార్యదర్శి ఎండీ కాజా, నాయక్, పాండు, నేరాలపల్లి, ఆవంచ జంగయ్య, నరేష్ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

తాదూరు: ఇంటింటికీ సీపీఐ ప్రజా పోరుయాత్ర నాల్గోరోజూ మండలంలోని గురువారం శిరిషవాడకు చేరుకున్నది. ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్రసమితి సభ్యులు వెంకటయ్య పాల్గొని మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం ఆస్తులను కాపాడాలని విదేశాలు ఉన్నటువంటి నల్లధనాన్ని వెనక్కి తెచ్చి ప్రతి అకౌంట్లో రూ. 15 లక్షలు వేయాలని డిమాండ్ చేశారు. ఎల్‌ఐసీ రైల్వేస్టేషన్ విమానాశ్రయాలను విశాఖ ఉక్కు ఆంధ్రులకు హక్కు విశాఖలో ప్రైవేట్ ప్రారంభం చేస్తుంటే ఊరుకునే ప్రసక్తి లేదని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మారేడు శివశంకర్, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి, సీపీఐ మండల కౌన్సిల్ సభ్యులు డి వెంకట్‌స్వామి, ఏఐఎస్‌ఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మధుగౌడ్, ప్రేమ్ కుమార్, నాయకులు నరేష్, ఏఐవైఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు ఆంజనేయులు, గుల్ల అశోక్, సొప్పరి రవి, తెలంగాణ ప్రజానాట్యమండలి కళాకారులు వాసు, మధు, నాగరాజు, వివిధ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



తిమ్మాజిపేటలో..



తాదూరులో..

ధాన్యం కొనుగోలుపై అవగాహన సదస్సు

• కలెక్టర్ పి. ఉదయ్ కుమార్



నవతెలంగాణ- కందనూలు

యాసంగి వరి ధాన్యం కొనుగోలుపై ఏప్రిల్ 21న జిల్లాలో అవగాహన సదస్సు ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ పి. ఉదయ్‌కుమార్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ సూచనల మేరకు రైతు పండించిన పంటకు ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరతో ధాన్యాన్ని కొనుగోలు చేయడమే కాకుండా జిల్లాలో చివరి గింజవరకు కొనుగోలు చేసేందుకు అవసరమైన ఏర్పాట్లపై చర్చించనున్నట్లు తెలిపారు. జిల్లా కలెక్టర్ అధ్యక్షతన శుక్రవారం ఉదయం 9.00 గంటలకు సుఖజీవన్‌రెడ్డి ఫంక్షన్ హాల్, ఉయ్యాలవాడలో అవగాహన సదస్సు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ అవగాహన సదస్సుకు ప్రాథమిక సహకారసంఘాల అధ్యక్షుడు, ఐకేపీ ప్రతినిధులు, మెప్మా ఏఎంసీ, రైతు సమన్వయ సమితి ప్రతినిధులు, ధాన్యం రావాణా చేసే కాంట్రాక్టర్లు, మండల సమాఖ్య ప్రతినిధులు, తాసిల్దార్లు, వ్యవసాయ విస్తీర్ణాధికారులు, రైస్ మిల్లర్లు తదితరులు ఈ సదస్సులో పాల్గొనాలని కోరారు. ఈ అవగాహన సదస్సులో ధాన్యం కొనుగోలు మార్గదర్శకాలతోపాటు ఆయాస్థాయిలో ఏమైనా సమస్యలు లోటుపాట్లు ఉంటే వాటిని పరిశీలించనున్నట్లు తెలియజేశారు.

కొత్త వార్డు సభ్యుడికి పరామర్శ



వెల్దండ : మండలంలోని కొత్తగ్రామం వార్డు సభ్యుడు పోనుగోటి విష్ణువర్ధన్ రావు గత కొన్నిరోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్నాడు. సంచారం తెలుసుకున్న బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు గోలి శ్రీనివాస్ రెడ్డి గురువారం కొత్తలోని ఇంటి వద్ద బాధితుడు విష్ణువర్ధన్‌రావును పరామర్శించి ఆరోగ్య పరిస్థితిపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం రూ. 10 వేల ఆర్థిక సాయం అందజేశారు. నిమ్స్ ఆస్పత్రి వైద్యులతో మాట్లాడి మెరుగైన వైద్యం అందించేందుకు కృషి చేస్తానని వెంటనే ఆస్పత్రిలో చేరాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు భూపతిరెడ్డి, సింగిల్ విండో డైరెక్టర్ నాగులునాయక్, ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షుడు బచ్చురా మకృష్ణ, పెద్దాపూర్ సర్పంచ్ గోరటి శ్రీను, నాయకులు రూపం వెంకన్న, ప్రవీణ్, సుమన్ నాయక్, కాలూరి విజయ్ కుమార్, భోగరాజు అర్జున్, శ్రీనుగౌడ్, మల్లయ్య బాల్‌రాం, రాజశేఖర్, సాయినాథ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి భజన పోటీల్లో వెల్దండ టీం ప్రతిభ

వెల్దండ: తెలంగాణ రాష్ట్ర భక్తిభజన సంకీర్తన ప్రచార పరిషత్ ఆధ్వర్యంలో శ్రీశైల పుణ్యక్షేత్రంలో మంగళవారం నిర్వహించిన రాష్ట్రస్థాయి భజన పోటీల్లో వెల్దండ గ్రామానికి చెందిన వీరబ్రహ్మేంద్రస్వామి భజన మండలి సభ్యులు స్వచ్ఛందంగా పాల్గొని భజన సంకీర్తనలు పాడి ప్రతిభ కనబర్చారు. ఈ సందర్భంగా భజన మండలి సభ్యులకు భక్తి భజన సంకీర్తన ప్రచార పరిషత్ వ్యవస్థాపక అధ్యక్షుడు జీవీఎం శివప్రసాద్ , అధ్యక్షుడు డబ్బికార్, వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శి జెఎన్‌వీ సుధారాణి చేతుల మీదుగా ప్రశంసా పత్రాలు అం దజేసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో భజన మండలి సభ్యులు రామా చారి, బాలయ్య, వీరారెడ్డి , కిషన్‌రావు, అంజయ్య, కృష్ణయ్య. అంజయ్య. వెం కట్ నారాయణ, ముత్యాలు, జగత్ రెడ్డి, సత్యనారాయణ, మిరియాల పద్మ కమల, బాలమ్మ, అనురాధ తదితరులు పాల్గొన్నారు.

మనఊరు - మనబడి పనులను వేగవంతం చేయాలి

వంగూరు: మండలంలోని ఎల్లమ్మ రంగాపూర్ గ్రామంలో పాఠశాల సందర్శించి మనఊరు- మనబడి కార్యక్రమం కింద కొనసాగుతున్న పనులను ఉపాధ్యాయులతో కలిసి ఎంపీ రాములు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ పనులు వేగంగా పూర్తిచేయాలని కాంట్రాక్టర్లకు సూచించారు. అదేవిధంగా 8, 9వ తరగతి పరీక్షలు రాస్తున్న విద్యార్థులకు, మంచిగా చదువుకొని భవిష్యత్తులో తల్లి దండ్రులకు, గ్రామానికి పేరు తీసుకురావాలని అన్నారు. ఈ కర్రెక్రమంలో అనంద్‌రెడ్డి, సురేందర్, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

పుస్తకాల వితరణ

నవతెలంగాణ -కొల్లాపూర్

మండలంలోని ముక్కిడిగుండంలో ఏర్పాటుచేసిన వాసుదేవయ్య గ్రంథాలయానికి బోడబండ తాండకు చెందిన యువకవి నేనవత్ రామదాసునాయక్ గురువారం పదివేల పుస్తకాలను బహు మతిగా అందజేశారు. "నేటి పోటీ ప్రపంచంలో విజ్ఞానం వికసించడానికి ' పోటీ పరీక్షలకు ఉపయోగపడటానికి అవసరమైన పుస్తకాలను" హైదరాబాదు నగరంలోని వివిధ పుస్తక విక్రయ కేంద్రాలలో తన సొంత డబ్బులతోకొని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వాసుదేవయ్య యూత్ అసోసియేషన్ అధ్యక్షుడు గంగం మల్లేష్ యాదవ్, గౌరవ అధ్యక్షుడు కేతావత్ శంకర్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

వీల్ చైర్స్ అందజేత

వెల్దండ: మహబూబ్నగర్ ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో మండల పరిధిలోని రాచూరు గ్రామానికి చెందిన వికలాంగులు పుట్టుకతోనే వికలత్వం ఉన్న పెద్దయ్య, రోడ్డు ప్రమాదంలో వికలాం గుడైన ఎరుకలి పెద్దయ్యలకు గురువారం ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి వీల్ చైర్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో రాచూర్ గ్రామ వార్డు సభ్యులు పడకంటి వెంకటేష్, ఆంజనే యులు, నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

ఇఫ్తార్ విందులో మాజీ ఎమ్మెల్యే ఎర్ర శేఖర్

నవతెలంగాణ- ఊర్కొండ

మండలంలోని ఊర్కొండపేటలో గురువారం కాంగ్రెస్ ఆధ్వర్యం లో మాధారం సర్పంచ్ ద్యాప నిఖిల్ రెడ్డి ముస్లిం సోదరులకు ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో టీపీసీసీ ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే ఎర్ర శేఖర్ పాల్గొన్నారు. కార్యక్రమంలో గ్రామ ముస్లిం పెద్దలు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

ముస్లింలకు దుస్తుల పంపిణీ

తిమ్మాజిపేట: ప్రభుత్వం ప్రతి ఏటా నిరుపేద ముస్లింలకు రంజాన్ పండుగను పురస్కరించుకొని దుస్తువులను పంపిణీ చేస్తుందని ఎంపీపీ రవీంద్రనాథ్ రెడ్డి అన్నారు. మండల కేంద్రంలో ఉన్న జామా మసీదులో రంజాన్ పండుగ సందర్భంగా గురువారం పేద ముస్లింలకు దుస్తులను తో కూడిన గిఫ్ట్ ప్యాక్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు జోగు ప్రదీప్, గ్రామ సర్పంచ్ వేణుగోపాల్ గౌడ్, కో-ఆప్షన్ సభ్యుడు అబ్దుల్ రజాక్, ఎంపీటీసీ లీలావతి, జిల్లా మార్కెట్ డైరెక్టర్ కవిత, ఉపసర్పంచ్ ఇబ్రహీం, నాయకులు కాళ్ల రాజు తదితరులు పాల్గొన్నారు.

అచ్చంపేట రూరల్: పవిత్ర రంజాన్ సందర్భంగా ముస్లిం మైనారిటీ కుటుంబ సభ్యులకు రంజాన్‌తోఫా పంపిణీ చేసినట్లు అచ్చంపేట పట్టణ రెండో వార్డు సాయినగర్ కాలనీ కౌన్సిలర్ సుంకరి నిర్మల బాలరాజు గురు వారం ఒక ప్రకటనలో తెలిపారు. ముస్లింలకు పవిత్రమైన రంజాన్ పండుగ సంద ర్భంగా రెండో వార్డులోని ముస్లింలకు తోఫా పంపిణీ చేసినట్లు తెలి పారు. ఈ కార్యక్రమంలో ముస్లింలు, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

వేసవి సెలవులో అప్రమత్తంగా ఉండాలి : సీఐ

మాగనూర్ : వేసవి సెలవులో విద్యార్థులు, యువకులు అప్రమత్తంగా ఉండాలని సీఐ సీతయ్య గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మాగనూరు మండల సర్కిల్ పరిధిలోని వివిధ గ్రామాల విద్యార్థులు విద్యా సంవత్సరం వార్షిక పరీక్షలు ముగిసినందున పిల్లలు, విద్యార్థులు వేసవి సెల వుల్లో గ్రామ శివారులోని చెరువులు, కుంటలకు వెళ్లకుండా తల్లిదండ్రులు జాగ్రత్తగా చూసుకోవాలని పేర్కొన్నారు. ఈత కోసం వెళ్లి ప్రమాదాల బారిన పడే అవకాశం ఉందని పేర్కొన్నారు. యువకులు ఈత కోసం చెరువుల వద్దకు వెళ్లొద్దని, వేసవి సెలవుల్లో కంప్యూటర్ శిక్షణ, లేదా క్రీడల్లో పాల్గొనాలని ఈసందర్భంగా సీఐ తెలిపారు.

మేధోసంపత్తిని పెంపొందించుకోవాలి : కలెక్టర్ కోయ శ్రీ హర్ష



ధన్వాడ : పుస్తక పఠనం ద్వారా మేధోసంపత్తిని పెంపొందించుకోవాలని కలెక్టర్ కోయ శ్రీహర్ష అన్నారు. గురువారం తన ఛాంబర్ లో జిల్లా వెనుక బడిన తరగతుల సంక్షేమ శాఖ ద్వారా విద్యార్థినులకు పుస్తకాలను పంపిణీ చేశారు.భారత స్వాతంత్ర్య పోరాటాల పై రచించిన పుస్తకాలను ప్రతి విద్యార్థి చదవాలన్నారు. వి ద్యార్థి దశ నుంచే ఇలాంటి పుస్తకాలను చదివి జ్ఞానాన్ని పెంపొం దించు కోవాలన్నారు. అభివృద్ధి చెందుతున్న అంశాలు , శాస్త్రీయత, తదితర అంశాలకు సంబంధించిన పుస్తకాలను చదవాలని అన్నారు. కార్యక్రమంలో వెనుకబడిన తరగతుల జిల్లా సంక్షేమ అధికారి కృష్ణమాచారి, విద్యార్థినులు తదితరులు పాల్గొన్నారు.

పోరాటాలతోనే సమస్యల పరిష్కారం

- మున్సిపల్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు గట్టన్న



మాగనూర్‌లో..

ధరూర్ : పోరాటాలతోనే సమస్యలు పరిష్కారమవుతాయని మున్సిపల్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు గట్టన్న పేర్కొన్నారు. గురువారం నాటితో వీవోఏల సమ్మె నాల్గో రోజుకు చేరుకుంది. ఈ సమ్మె శిబిరాన్ని సందర్శించి వారికి మద్దతు తెలిపి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఐకేపీ వీవోఏ ల సమ్మెను మానవతా దృక్పథంతో చూసి వారికి ఉద్యోగ భద్రత కల్పించడంతో పాటు కనీస వేతనాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు ఏ.వెంకటస్వామి మాట్లాడుతూ చేస్తున్న సమ్మెకు అధికారులు మద్దతు ఇవ్వడం మానేసి వారిని విధుల్లో చేరాలని ఒత్తిడి చేయడం సరైంది కాదని అన్నారు. మోకాళ్లపై కూర్చొని నిరసన తెలిపారు. తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించే వరకు ఉద్యమం విరమించబోమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ యూనియన్ పట్టణ అధ్యక్షుడు రాజేష. మండల అధ్యక్షుడు తిమ్మప్ప, లక్ష్మణ్, వెంకట్రామయ్య, వరలక్ష్మి, అనిత, కవిత , రాణి , కృష్ణవేణి, కలవతమ్మ తదితరులు పాల్గొన్నారు.

మాగనూర్: నారాయణ పేట జిల్లా మాగనూర్ మండల కేంద్రంలో ఐకేపీ వీఓఏలు చేపట్టి సమ్మె గురువారం నాటికి నాల్గో రోజుకు చేరింది. ఈ సందర్భంగా సీపీఎం మండల సీనియర్ నాయకులు భారత్ కుమార్ మాట్లాడుతూ వీఓఏలకు కనీస వేతనం రూ.26000/-లు చెల్లించాలని డిమాండ్ చేశారు. సీఐటీయూ జిల్లా కన్వీనర్ ఆంజనేయులు మాట్లా డుతూ వీఓఏలను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించాలన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు వాకిటి వెంకటయ్య, డీవైఎఫ్ఐ జిల్లా నాయకులు నరేష్, మండల అధ్యక్షుడు బాబు, మండల కార్యదర్శి విష్ణు, కోశాధికారి రఘు, బాలు, మారుతి, వరలక్ష్మీ మహేశ్వరమ్మ రవి, వెంకటమ్మ, భాగ్యమ్మ పావని ,రవి, కరెప్ప, బుగ్గప్ప, సూర్య నారాయణ, అనసూయ ఉన్నారు.

వ్యక్తి ఆత్మహత్యాయత్నం

ధరూర్ : ఎరు తొలగించి వేరొక పేరు చేర్చారని ఓ వ్యక్తి కలెక్టరేట్ కార్యాలయం ఎదుట ఒంటిపై పెట్రోల్ పోసుకొని ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన సంఘటన గురువారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయం వద్ద గురువారం చోటుచేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి.. ఫిజికల్ హ్యాండ్ క్యాప్డ్ కింద 15వ వార్డుకు చెందిన శాలిమియాకు డబల్ బెడ్ రూమ్ ఇల్లు సెలెక్ట్ అయింది. తనకు కాకుండా ఇతరులకు కేటాయించారని శాల్మియా తన ఒంటిపై పెట్రోల్ పోసుకొని ఆత్మహత్యాయత్నం చేసుకోవడానికి పూనుకోగా పోలీసులు గమనించి పెట్రోల్ బాటిల్ లాక్కొని ఆయనపై నీళ్లు పోశారు. పోలీసులు అదుపులో తీసుకొని నీకు న్యాయం చేస్తామంటూ హామీ ఇచ్చారు.నాకు న్యాయం జరగకపోతే నేను నా కుటుంబం ఆత్మహత్య చేసుకుంటామని శాల్మియా పేర్కొన్నారు.

రెడ్ క్రాస్ సేవలు చిరస్మనీయం : అదనపు కలెక్టర్



ధరూర్ : రెడ్ క్రాస్ సొసైటీ సేవలు చిరస్మనీయమని అడిషనల్ కలెక్టర్ అపూర్వ చౌవన్ అన్నారు.గురువారం గద్వాలలోని అక్షయ బంక్వెట్ హాల్‌లో జోగులాంబ గద్వాల జిల్లా సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి జిల్లా రెడ్ క్రాస్ చైర్మన్ జీ రమేష్ అధ్యక్షత వహించగా జోగులాంబ గద్వాల జిల్లా అదనపు కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి సమావేశాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ .."జోగులంబ గద్వాల జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ సేవ లు మరువలేనివి అని, రెడ్‌క్రాస్ సేవలను కొనియాడారు. అంతేగాక రాష్ట్రానికి ఆదర్శంగా 12 మండలాలలో రెడ్ క్రాస్ మండల శాఖలు నేర్పరచడం, రక్తదాన శిబిరాలు, ప్రథమ చికిత్స కు సంబంధించిన శిక్షణ కార్యక్రమాలు ఎంతో గుర్తించదగినవి అని పేర్కొన్నారు. ఇన్ని సేవలు అందిస్తున్న ఈ రెడ్ క్రాస్ సొసైటీకీ శాశ్వత భవనం లేకపోవడం బాధాకరం అన్నారు. ఈ సందర్భంగా 2019 నుంచి 2023 వరకు జరిగిన మూడు సంవత్సరాల వార్షిక నివేదికను రెడ్ క్రాస్ సభ్యుల మధ్య ఆవిష్కరించారు. సేవలందించిన రెడ్ సభ్యులకు, మండల కార్యదర్శులకు గోల్డ్ మెడల్స్, ప్రశంసా పత్రాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ జర్నలిస్ట్, రచయిత రమేష్ బాబుని గోల్డ్ మెడల్ ,మెమోంటోతో అడిషనల్ కలెక్టర్ ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్ర మానికి వ్యాఖ్యాతగా భాషా పండితులు మహేందర్ వ్యవహ రించారు.ఈ కార్యక్రమంలో సొసైటీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ మోహన్ రావు, కోశాధికారి చెట్టు కింది అయ్యపు రెడ్డి,పోషక సభ్యులు డాక్టర్ సుహాసిని విక్రమసింహారెడ్డి, ఉపాధ్యక్షులు ఎండీ తాహిర్, కార్య నిర్వాహక సభ్యులు అక్బర్ బాషా, గంగాధర్ గౌడ్, వరద రవికుమార్,హనుమంత్ రెడ్డి, శివప్రసాద్ రెడ్డి పాల్గొన్నారు.

మంత్రిపై అసత్య ఆరోపణలు తగదు : ఎంపీపీ



ఇటిక్యాల : రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్ రెడ్డి పై అసత్య ఆరోపణలు చేయడం మానుకోవాలని ఎంపీపీ స్నేహ శ్రీధర్ రెడ్డి, జెడ్పీటీసీ సభ్యుడు హనుమంత్ రెడ్డి, పీఏసీఎస్ అధ్యక్షుడు రంగారెడ్డి హెచ్చరించారు. గురువారం మండలంలోని ఎర్రవల్లి చౌరస్తాలో ఖగునాథ్‌రెడ్డి నివాసంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఎంపీపీ మాట్లాడుతూ మంత్రి నిరంజన్ రెడ్డి వ్యవసాయ కుటుంబంలో జన్మించారని, ఆయనకున్న ప్రతి గుంట అధికారిక భూమిని దానిని తప్పు దోవ పట్టించేందుకు ఆధారాలు లేని అసత్య ఆరోపాలు చేయడం భాజపా నాయకులకు, రఘునందన్‌కు తగునా అని ప్రశ్నించారు. సింగల్ విండో చైర్మన్ రంగారెడ్డి మాట్లాడుతూ చండూర్ భూములను స్వేచ్ఛగా సర్వే చేసు కోవాలని..దానికి కావాల్సిన ఏర్పాట్లు.. ఈ ప్రాంత బీఆర్ఎస్ నాయకులు చూసుకుంటారని చెప్పారు. రఘునందన్ ఇప్పటికైనా మంత్రికి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ హనుమంత్ రెడ్డి, షేక్ పల్లి సర్పంచ్ రవీందర్ రెడ్డి, బీచుపల్లి సర్పంచ్ సుధాకర్ రెడ్డి , టీఆర్ఎస్ నాయకులు కోటిరెడ్డి ప్రతాప్‌రెడ్డి, బట్లదిన్నే భాస్కర్ రెడ్డి ,రాగన్న, పెద్దలక్ష్మన్న ,రాముడు, మండల యూత్ అధ్యక్షుడు నరసిం హారెడ్డి, టీఆర్ ఎస్వీ వీరబాబు, నరసింహారెడ్డి, తిమ్మారెడ్డి, అశోక్ పాల్గొన్నారు.

ఉదారతను చాటుకున్న రామాంజనేయులు

ధరూర్ : జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని వెన్నెల హాస్పటల్ వద్ద పెద్ద గుంత ఏర్పడింది. దీంతో ఆ గోతిలోకి బిల్డింగ్ పైనుంచి మురికి నీరు చేరి హాస్పటల్ కి వచ్చే రోగులు, అటుగా వెళ్లే వాహనదారులకు ఇబ్బందికరంగా మారింది.గుంతలో నీళ్లు ఉండడంతో అటుగా వెళ్లే ప్రయాణికులు కింద పడ్డ సంఘటనలు లేకపోలేదు. ఈ విషయమై మున్సిపల్ కౌన్సిలర్, అధికారుల దృష్టికి తీసుకువచ్చినప్పటికీ పట్టించుకున్న దాఖలాలు లేవు. దీంతో గురువారం ఆ గుంతను ట్రాక్టర్ తో మట్టి వేయించి డోజరు సహాయంతో పూర్తి చేశాడు. అటుగా వెళ్లే వాహనదారులు రిపోర్టర్ రామాంజనేయులు అభినందించారు.

వరిధాన్యం కొనుగోలుకు చర్యలు చేపట్టాలి

- జెడ్పీ చైర్‌పర్సన్ సరిత, కలెక్టర్ వల్లూరు క్రాంతి



ధరూర్ : 2022-23 రబి సీజన్ కు సంబంధించిన వరి ధాన్యం కొనుగోలుకు పకడ్బందీ చర్యలు చేపట్టాలని జెడ్పీ చైర్‌పర్సన్ సరిత, కలెక్టర్ వల్లూరు క్రాంతి సూచించారు. గురువారం కలెక్టరేట్ సమావేశం హాల్‌లో యాసంగి సీజన్ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద చేపట్టాల్సిన ఏర్పాట్లపై అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యాసంగిలో వరిధాన్యం కొనుగోలు కేంద్రాలపై రైతులకు అవగాహన కల్పించాలన్నారు. యాసంగి వరి కొనుగోలు ప్రణాళిక ప్రకారం ముందస్తు చర్యలు తీసుకోవాలని, మిల్లులకు తేమ లేకుండా నాణ్యమైన వరి ధాన్యాన్ని తరలించే విధంగా రైతులు కేంద్రాలకు తీసుకురావాలని పేర్కొన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బంది కలుగకుండా చూసుకోవలసిన బాధ్యత మన అందరిపై ఉందని అన్నారు.జిల్లా లో 69 వరి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నామని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రతి కొనుగోలు కేంద్రం దగ్గర ఫ్లెక్సీ ఏర్పాటు చేసి ధరలు, తేమశాతం తదితర వివరాలు ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రణాళిక ప్రకారం టోకెన్లు ఇచ్చి సెంటర్‌లకు ధాన్యం వచ్చే విదంగా చూడాలని రైతులకు ఎలాంటి నష్టం కలుగకుండా వరి కొనుగోళ్లు జరగాలని సూచించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించేందుకు సిద్ధం చేయాలన్నారు. 69 సెంటర్స్, జిల్లాలో 1.77 లక్షల టన్నుల వరి ధాన్యం సేకరించే ప్రణాళిక పెట్టు కున్నట్లు తెలిపారు. 18 లక్షల గన్నీ బ్యాగులు ఉన్నాయని, మిగతా బ్యాగులకు చర్యలు తీసుకుంటామన్నారు. రవాణా విషయంలో రైతులు నష్టపోకుండా తగు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా ఎస్పీ సృజన , డీ.ఎస్ఓ రేవతి , డీఎం. సివిల్ సప్లై ప్రసాద రావు, డీఆర్డీఏ ఉమా దేవి , వ్యవసాయాధికారి గోవిందు నాయక్ ,మార్కెటింగ్ అధికారి పుష్ప, మహేష్, సొసైటీ అధ్యక్షులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నిర్మాణ పనులు పూర్తి చేయాలి : కలెక్టర్

మన ఊరు - మన బడి కార్యక్రమం కింద మంజూరైన నిదులతో పాఠశాలలో చేపట్టిన మేజర్, మైనర్ నిర్మాణ పనులు, ఈజీఎస్ పనులను పూర్తి చేసి ప్రారంబోత్సవానికి సిద్ధం చేయాలని కలెక్టర్ వల్లూరు క్రాంతి ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ సమావేశం హాలులో పంచాయతీ రాజ్ ఎస్ ఈ , డీఈ లు, ఏఈల పల్లె దవాఖానలు, అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇప్పటివరకు మన ఊరు, మనబడి కార్యక్రమం ద్వారా సూచించిన పనులు త్వరిత గతిన పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. పాఠశాలల్లో మరుగుదొడ్ల నిర్మాణం, అద నపు గదులు, డ్రింకింగ్ వాటర్, ఎలక్ట్రిసిటీ పనులు పూర్తి చేయాలని ఆదేశి ంచారు. పనులు పెండింగ్ ఉన్నవో అక్కడ మేజర్, మైనర్ రిపేరు పనులు పూర్తి చేయాలని అన్నారు. అన్ని మండలాల వారీగా సమీక్షించారు. మండలాల్లోని జెడ్పీ హై స్కూల్లో, ప్రాథమిక పాఠశాలలో మరుగుదొడ్ల ,అదనపు గదుల నిర్మాణం పనులు పూర్తి ప్రోగ్రెస్ లోకి రావాలని , జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలో పనులు జరిగినవి ఆన్లైన్లో అప్లోడ్ చేయాలన్నారు. నిర్మాణ పనులలో అలసత్వం వహించరాదని,స్కూల్ వారీగా పనులు పూర్తి చేసి ఆన్లైన్ రికార్డు నమోదు చేయాలన్నారు. ఈఈలు, డీఈలు పాఠశాలలో ప్రహరీ, మరుగుదొడ్ల తదితర సదుపాయాలపై వ్యక్తిగ తంగా పర్యవేక్షించాలని అన్నారు. ఇంకా మొదలు పెట్టని పనులను త్వరలో మొదలు పెట్టి సంబందిత ఫోటోలు పంపించాలని సూచించారు. పనులు మే చివరి నాటికి పూర్తి చేయాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. బస్తీ దవాఖానలు, (పీహెచ్‌పీలు) పాఠశాలల నిర్మాణ పనులు ఎంతవరకు వచ్చాయని డెమో ద్వారా వాటికీ సంబంధించిన ఫోటోలు, స్కూల్స్ కలర్‌కు సంబంధించిన ఫోటోలు చూశారు. అన్ని గ్రామాల్లో పీహెచ్‌సీ పనులు ముమ్మరం చేసి పనులు పూర్తి చేయాలన్నారు. పల్లె దవాఖానాల పనులు పూర్తిచేసి ప్రారంభానికి సిద్ధం చేయాలని పేర్కొన్నారు. జిల్లాలో సబ్ సెంటర్లు పెండింగ్ ఉన్నవాటిని పూర్తి చేయాలన్నారు. హెల్త్ సబ్ సెంటర్ల పనులు మొదలు పెట్టిన వాటిని పూర్తి చేసి త్వరగా వినియోగంలోకి తీసుకురావాలని అన్నారు. జిల్లాలో ఎంపికైన పాఠశాలలలో ఆహ్లాదకరమైన వాతావరణం ఉండే విదంగా మొక్కలు నాటి, పెయింటింగ్ , పాత్ వే పనులు సర్పంచ్‌లతో మాట్లాడి త్వరగా పూర్తయ్యే విధంగా చూడాలని ఆదేశించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ అపూర్వ చౌహాన్, , డీఈ రవీందర్, పీఆర్ ఈఈ ఆంజనేయులు, అన్ని మండలాల డీఈలు, ఏఈలు, అధికారులు పాల్గొన్నారు.

అర్హులందరికీ ఇండ్లు మంజూరు చేయాలి

- సీపీఐ(ఎంఎల్) ప్రజా పంథా నాయకులు





ఊట్కూర్ : అర్హులందరికీ రెండు పడకల గదుల ఇల్లు మంజూరు చేయాలని సొంత ఫలం ఉన్న వారికి పది లక్షల రూపాయలు మంజూరు చేయాలని సిపిఐ ఎంఎల్ ప్రజాపంథా మక్తల్ డివిజన్ కార్యదర్శి సలీం అన్నారు. సీపీఐ ఎంఎల్ ప్రజాపంథా ఆధ్వర్యంలో మండల కేంద్రమైన ఉట్కూర్ బస్టాండ్ సెంటర్ నుంచి ర్యాలీగా తాహ సీల్దార్ కార్యాలయం వరకు చేరుకొని ధర్నా నిర్వహి ంచారు. ధర్నాను ఉద్దేశించి పార్టీ డివిజన్ నాయ కులు వై. చెన్నప్ప, మక్తల్ డివిజన్ కార్యదర్శి సలీమ్, ఏఐపీకేఎస్ జిల్లా నాయకులు, పీ వై ఎల్ జిల్లా ఉపా ధ్యక్షులు సిద్దు , అంజప్ప , గోవర్ధన్ రెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కనకరా యుడు, చిన్న బాలు మాట్లాడుతూ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికలకు ముందు పేదలందరికీ ఇండ్లు, సొంత స్థలాలు ఉన్నవారికి ఇండ్లు మంజూరు చేయి స్తామని హామీ ఇచ్చి పదేళ్లు పూర్తి కావస్తున్న నేటికీ పేదలకు ఇండ్లు మంజూరు చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. పేదలందరికీ ఇండ్లు, ఇండ్ల స్థలాలు కేటాయించాలని డిమాండ్ చేశారు.కార్యక్రమంలో మండలంలోని 10 గ్రామాల నుంచి అర్హులైన పేద లు ఆందోళనలో పాల్గొన్నారు. ఇండ్లు, ఇండ్ల స్థలాలు కేటాయించాలని ఏప్రిల్ 24 న జిల్లా కలెక్టరేట్లో నిర్వహించనున్న ఆందోళనకు ప్రజలు పెద్దమొత్తంలో తరలిరావాలని పిలుపునిచ్చారు. అనంతరం వివిధ డిమాండ్లతో కూడిన విన తి పత్రాన్ని తాహసిల్దార్‌కు అందజేశారు. ఈ కార్యక్ర మంలో బాబు ,జోగు నరసమ్మ కృష్ణ, సాగర్, కృష్ణ య్య , బాలప్ప, పిరికి రాము, లింగప్ప పాల్గొన్నారు.

ధన్వాడ : సీపీఐ(ఎంఎల్)ప్రజాపంథా ఆధ్వర్యంలో నారాయణపేట జిల్లా ధన్వాడ మండల కేంద్రంలో గురువారం ర్యాలీ నిర్వహించి తాహ సీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ మండల నాయకులు వై. రాజు అధ్యక్షత వహించగా ప్రజలను ఉద్దేశించి డివి జన్ నాయకులు కొత్తపల్లి రామాంజనేయులు, కే. బీరప్ప మాట్లాడారు. తాహసీల్దార్‌కు వినతిపత్రం సమర్పించారు. కార్యక్రమంలో బీరప్ప కథలప్ప అం జప్ప నగేష్ అంజమ్మ పార్వతమ్మ పాల్గొన్నారు.

ఆకస్మికంగా మరికల్ పోలీస్‌స్టేషన్ తనిఖీ



మరికల్ : మరికల్ పోలీస్ స్టేషన్‌ను ఎస్పీ ఎన్. వెంకటేశ్వర్లు గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. సిబ్బంది విధులపై అడిగి తెలుసుకున్నారు. పోలీస్ స్టేషన్లో ఎస్సై హరిప్రసాద్ రెడ్డిని పెండింగ్ లో ఉన్న ఫైల్స్ గురించి అడిగి తెలుసుకుని పలు సూచనలు చేశారు. కేసుల దర్యాప్తు వేగవంతం చేసి నిందితులకు శిక్ష పడే విధంగా కృషి చేయాలని ఎస్పీ సూచించారు. పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించి పరిశుభ్రత పాటించాలని పోలీస్ స్టేషన్ చుట్టూ ప్రహరీ నిర్మించాలని సూచించారు. వివిధ కేసులలో పెండింగ్లో ఉన్న పాత వాహనాలను ప్రభుత్వ జీవో ప్రకారం వేలం వేయాలని సూచించారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ రాబోయే ఎలక్షన్స్ దృష్టిలో పెట్టుకొని పోలీసులు ప్రతి గ్రామానికి వెళ్లి ప్రజలతో మమేకమవుతు వారి సమస్యలు తెలుసుకోని ప్రజలతో సత్సం బంధాలు కలిగి ఉండాలని అన్నారు.ఫిర్యాదులపై తక్షణమే స్పందించి ఫిర్యాదు దారులకు న్యాయం చేయడంతో పాటు భరోసా, భద్రత కల్పించాలని తెలిపారు. పోలీస్ స్టేషన్ లాకప్ లో అనవసరంగా ఎవర్ని పెట్టరాదని నా దృష్టిలో లేకుండా లాకప్ లో ఉంటే సంబంధిత అధికారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. రోడ్డు భద్రత నియమాలు సైబర్ నేరాలు, సామాజిక అంశాలపై పోలీస్ కళాబృందం ప్రజలకు అవగాహన కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. మహిళా నేరాలను అరికట్టడానికి షీ టీమ్ పోలీసులతో నిఘా ఏర్పాటు చేయడం జరుగుతుందని,అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు. పోలీస్ స్టేషన్ పరిధిలో దొంగతనాల నిర్మూలన కొరకు పెట్రోలింగ్, బిట్స్ పెంచడంతో పాటు క్రైమ్ పోలీసుల ద్వారా నిఘా ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. తనిఖీలో డీఎస్పీ సత్యనారాయణ , ఎస్సై హరి ప్రసాద్ రెడ్డి, పోలీస్ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మైనార్టీల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

- గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి


ఊట్కూర్‌లో..

ధరూర్ : మైనార్టీల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం అని గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి అన్నారు.గురువారం రంజాన్ పర్వదినం పురస్కరించుకొని గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో 1500 మంది పేద మైనార్టీ మహిళలకు గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి సొంత ఖర్చుతో ఎమ్మెల్యే తనయుడు బండ్ల సాయి సాకేత్ రెడ్డి చేతుల మీదుగా నిరుపేద మైనార్టీలకు తోఫాను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అల్లా ఆశీస్సులతో తెలంగాణ రాష్ట్రం, గద్వాల నియోజకవర్గం ప్రజలు సుఖ సంతోషాలతో జీవించాలని మనస్ఫూర్తిగా అల్లాను కోరుకున్నట్లు తెలిపారు.ప్రజలందరికీ రంజాన్ పండగ శుభాకాంక్షలు. అలాగే గద్వాల మండలం గోనుపాడు మసీదు దగ్గర రాష్ట్ర ప్రభుత్వం ద్వారా నిరుపేద ముస్లింలకు రంజాన్ పండుగ సందర్భంగా రంజాన్ తోఫా, దుస్తుల పంపిణీని ఎమ్మెల్యే ఆదేశాల మేరకు.. సర్పంచులు సంఘం జిల్లా అధ్యక్షుడు, గ్రామ సర్పంచ్ మజీద్ చేతుల మీదుగా కిట్లను అందజేశారు. గోనుపాడు గ్రామంలో ఈద్గా నిర్మాణానికి కేసీఆర్ ,ఎమ్మెల్యే సహకారంతో నిర్మాణం పూర్తి చేసుకోవడం జరుగుతుందని పేర్కొన్నారు. ఆయా కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బీఎస్ కేశవ్, ఉమ్మడి జిల్లా డైరెక్టర్ సుభాన్, ఎంపీపీ ప్రతాప్ గౌడ్, వైస్ చైర్మన్ బాబర్, కౌన్సిలర్ నరహరి శ్రీనివాసులు, ఉమ్మడి జిల్లా కేటీఆర్ యువసేన ప్రధాన కార్యదర్శి కృష్ణ కుమార్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు కోటేష్, ఖలీల్, నీలేశ్వర్ రెడ్డి, బీచుపల్లి, సీసాల పాషా, భగీరథ వంశీ, కురుమన్న, రెహమాన్, ఫయాజ్ , నాయకులు , కార్యకర్తలు ,యూత్ సభ్యులు,ఎంపీటీసీ వాట్ల మ్మన్నయ్య ముస్లింలు పాల్గొన్నారు.

అన్ని మతాలకు ప్రాధాన్యత

గట్టు : తెలంగాణ ప్రభుత్వంలో అన్ని మతాలకు ప్రాధాన్యత కల్పిస్తున్నట్లు ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి అన్నారు. గురువారం రంజాన్ పండుగ సందర్భంగా (రంజాన్ తోఫా) దుస్తుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి హాజరై నిరుపేద మైనార్టీలకు పంపిణీ చేశారు. గద్వాల్ నియోజకవర్గం గట్టు మండలంలోని మాచర్ల గ్రామంలో రంజాన్ మాసం సందర్భంగా ముస్లింలకు ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందు కార్యక్రమానికి ఎమ్మెల్యే హాజరై ముస్లింలతో కలిసి భోజనం చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ విజయ్, సర్పంచుల సంఘం మండల అధ్యక్షుడు హనుమంతు నాయుడు, సర్పంచ్లు ధనలక్ష్మి సిద్ధిరామప్ప, గట్టు మండల మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఆలీ, జడ్పీ కో ఆప్షన్ నెంబర్ , మండల కో. ఆప్షన్ నెంబర్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు గద్వాల తిమ్మప్ప, బజారి, రాము, చంద్రశేఖర్ రెడ్డి, సురేష్, ఫయాజ్ , యువ నాయకులు మధుసూదన్ రెడ్డి, గోవిందు, వినోద్ శెట్టి, ఆనంద్, మహబూబ్, బాబు, మైనార్టీ నాయకులు , బీఆర్ఎస్ నాయకులు ,కార్యకర్తలు పాల్గొన్నారు.

రంజాన్ కిట్ల పంపిణీ

ఊట్కూర్ : మండలంలోని చిన్న పొర్ల గ్రామంలో వీజేఆర్ ఫౌండేషన్ అధినేత పర్కటం జగన్నాథ్ రెడ్డి ఆధ్వర్యంలో ముస్లిం పేదలకు రంజాన్ సందర్భంగా కిట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మక్బుల్ పాషా , చాంద్ పాషా తదితరులు పాల్గొన్నారు.

రికార్డులను పకడ్బందీగా నమోదు చేయాలి

- ఎంపీఓ వెంకటేశ్వర్ రెడ్డి

ఊట్కూర్ : గ్రామపంచాయతీ రికార్డులను పకడ్బందీగా ఎప్పటికప్పుడు నమోదు చేయాలని ఎంపీఓ వెంకటేశ్వర్‌రెడ్డి అన్నారు. మండలంలోని ఎర్గట్‌పల్లిలో గ్రామపంచాయతీ రికార్డులను ఆయన తనిఖీ చేశారు. అలాగే గ్రామంలో పారిశుద్ధ్యంపై ఆరాతీశారు. అనంతరం నర్సరీని బృహత్ పల్లె ప్రకృతి వనాన్ని పరిశీలించి మొక్కల వివరాలను అడిగి తెలుసుకున్నారు . అనంతరం నిర్వాహకులకు పలు సూచనలు చేశారు. కంపోస్ట్ ఎరువుల తయారీ విధానాన్ని పరిశీలించారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం పనులు చేపట్టాలని సూచించారు. ఏమైనా సమస్యలు ఉంటే ఎప్పటికప్పుడు అధికారుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శితో పాటు తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే

ఊట్కూర్ : మండలంలోని లక్ష్మీ పల్లి గ్రామంలో బీఆర్ఎస్ కార్యకర్త మృతి చెందాడు. గురువారం బాధిత కుటుంబాన్ని మక్తల్ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి పరామర్శించారు. బాధిత కుటుంబానికి అన్ని విధాలుగా ఆదుకుంటామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

విద్యార్థులకు కుల ధ్రువపత్రాలు అందజేత

దరూర్ : జోగులాంబ గద్వాల జిల్లాలోని ఎస్సీ విద్యార్థులకు వివిధ మండలాలలో కుల ధ్రువీకరణతో పాటు దరఖాస్తు చేసుకోవాలని ప్రతిపాదనతో జిల్లా కలెక్టర్ సూచనల మేరకు డీఎస్ఓ అధికారి శ్వేతా ప్రేదర్శిని, ఎంఈఓ సురేష్ మండలాల వారీగా విద్యార్థులకు కుల, ఆదాయం సర్టిఫికెట్లతో పాటు స్కాలర్షిప్ కొరకు పెద్ద ఎత్తున దరఖాస్తు చేయించి మండలంలోని విద్యార్థులకు కులం, ఆదాయం సర్టిఫికెట్లు పంపిణీ చేశారు. విద్యార్థులకు స్కాలర్షిప్ మంజూరు చేయడం జరిగిందని ఎంఈఓ సురేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఆర్పీలు నర్సింలు, బతుకమ్మ ,మదర్ సాబ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

రైతు బీమా చెక్కు అందజేత



గట్టు : మండలంలోని చాగదోన గ్రామానికి చెందిన మంగలి జయమ్మ గత నెలలో అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందారు. రైతుకు కేసీఆర్ రైతు బీమా పాలసీ ఉండడంతో గురువారం ఆమె కుమారుడు సుధాకర్ కు ఐదు లక్షల బీమా చెక్కును చాగదోన గ్రామంలో ఎంపీపీ స్వగృహంలో అందజేశారు. గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు గట్టు ఎంపీపీ జే.విజయ్ కుమార్ చేతుల మీదుగా రైతు బీమా కింద మంజూరైన రూ. 5 లక్షలు చెక్కును బాధిత కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు ఎండీ సుభాన్, గురన్న, గుడిసే మహేశ్ , భాస్కర, సత్యన్న , జయరాజ్ , నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ సమస్యలపై ఆరా..

ధరూర్ : గద్వాల జిల్లా కేంద్రంలోని 3వ వార్డును మున్సిపల్ చైర్మన్ బీఎస్. కేశవ్ మంగళవారం పరిశీలించారు.విద్యుత్ అధికారులు 3వ వార్డులో బీఆర్ఎస్ నాయకులు నాగులు యాదవ్‌తో కలిసి విద్యుత్ సమస్య లపై ఆరాతీశారు.త్వరలో విద్యుత్ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని విద్యుత్ అధికారులు తెలిపారు.విద్యుత్ అధికారులు ఏఈ, లైన్మెన్, వార్డు ప్రజలు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యూత్ సభ్యులు పాల్గొన్నారు.

28న ఐదో తరగతి ప్రవేశానికి పరీక్ష

మరికల్ : సాంఘిక గిరిజన వెనుకబడిన సంక్షేమ సాధారణ గురుకులాలలో ఐదో తరగతి ప్రవేశానికి ఈ నెల 28న ప్రవేశ పరీక్ష నిర్వహిస్తున్నట్లు మరికల్ గురుకుల కళాశాల ప్రిన్సిపాల్ అనురాధ తెలిపారు. దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు వెబ్సైట్‌లో హాల్ టికెట్లు డౌన్లోడ్ చేసుకొని పరీక్ష కేంద్రానికి సమయానికి చేరుకోవాలని సూచించారు. విద్యార్థులు బ్లూ లేదా బ్లాక్ పెన్నును తీసుకురావాలని పేర్కొన్నారు. ఆదివారం ఉదయం 11 గంటల నుంచి ఒంటిగంట వరకు పరీక్ష నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.

ముదిరాజ్‌లను బీసీ ఏకి మార్చాలి

మరికల్ : ముదిరాజ్‌లను బీసీ డీ నుంచి బీసీ ఏలో కి మార్చాలని ముది రాజ్ సంఘం జిల్లా నాయకుడు నాగరాజు అన్నారు. గురువారం మండల కేంద్రంలోని గజలమ్మ దేవాలయం గుడి దగ్గర ముదిరాజుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. అనంతరం నారాయణపేట జిల్లా ముదిరాజ్ మహాసభ నూతన అధ్యక్షులుగా ఎన్నుకోబడ్డ నాగరాజు ముదిరాజ్, మరికల్ ముదిరాజ్ మహాసభ నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మరికల్ మత్స్యకార సంఘం అధ్యక్షుడు కే నారాయణ, సురటి శేఖర్, జే. కొండయ్య, పెంట మీద సత్యన్న , సురటి శ్రీనివాసులు , మేస్త్రి కుర్మన్న , మడ్డిరాజు ,పోలేముని రామకృష్ణ, జంగిడి రాజు, గానేటి రాజు, పీ. రాఘవేంద్ర, పీ. రవి కిరణ్ , అడుగోని శేఖర్ , ఆంజనేయులు ,బొంత మొగులయ్య, జంగిడి మొగులయ్య, కానుగంటి ఆంజ నేయులు, బొంతమోహన్, కనుగంటి రాజేందర్, సురటి. వెంకటేష్ ,మడ్డి కొండప్ప, మడ్డి రాజు తదితరులు పాల్గొన్నారు.